సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

మంగళవారం ● 2 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 157 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

S & D



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త సంవత్సరంలో తమ విఘ్నాలను తొలగించాలని కోరుతూ ఆశీల్‌మెట్ట వద్ద గల సంపత వినాయకునికి పూజలు చేస్తున్న దృశ్యం.
–న్యూస్‌లీడర్, విశాఖపట్నం



పీతల్లా తాగేశారు

డిసెంబరు 31న రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు
గతం కంటే గణనీయంగా పెరిగిన వినియోగం

ఒక్క రోజులో రూ.5 కోట్లు అమ్మకాలు

ఎక్కడ ఎంత అమ్ముడైంది ?

	గ్రామీణ జిల్లాలో	అర్బన్ జిల్లాలో
డిసెంబర్ నెల	రూ.100 కోట్లు	75.48 కోట్లు
లిక్కర్	18 % పెరుగుదల	46 % పెరుగుదల
బీర్	30 % పెరుగుదల	15 % పెరుగుదల
డిసెంబర్ 31న...		
బీర్ కేసులు	3000	3106
లిక్కర్ కేసులు	3500	4397
విలువ	రూ.2.10 కోట్లు	రూ.2.9 కోట్లు

విశాఖక్రైం,న్యూస్‌లీడర్: గడిచిన ఏడాది డిసెంబరు నెలలో విశాఖ అర్బన్, గ్రామీణ జిల్లా మందుబాబులు పోటీ పడినట్టుగా తాగేశారు. ఎక్సైజ్ అధికారులు చెబుతున్న లెక్కలు వింటే మతిపోతోంది. వామ్మో ! మన వాళ్లు ఇంత మందు తాగేశారా అంటూ నోరెళ్లబెట్టాల్సి వస్తోంది. మునుపటితో పోలిస్తే గత ఏడాది డిసెంబరు నెలలో మద్యం వినియోగం బాగా పెరిగిపోయింది. 2016 సంవత్సరంతో పోలిస్తే బీరు, మద్యం అమ్మకాల్లో బోలెడు వ్యత్యాసం కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా మద్యం సరఫరా చేయడానికి అర్బన్ పరిధిలో రెండు, గ్రామీణ మిగతా 2లో ▶

మాంసానికి డిమాండ్..

కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో మాంసానికి విపరీతమైన డిమాండ్ నెలకొంది. హెటళ్లు, రెస్టారెంట్ల వినియోగంతో పాటుగా సామాన్య ప్రజలు కూడా విందు భోజనాల్లో మాంసాన్ని అధికంగా వినియోగించారు. ఎవరి స్థాయిలో వారే కొత్త సంవత్సరం సందర్భంగా విందు వినోదాలు ఏర్పాటు చేసుకున్నారు. ఒక పక్క మద్యం ఏరులై పారుతుంటే మరో పక్క కమ్మని మాంసాహారం కోసం అర్రులు చాచారు. దాంతో చికెన్,మటన్ వంటివి విపరీతంగా అమ్ముడయ్యాయి. ఆదివారం రాత్రి పది గంటలు దాటినా చికెన్ దుకాణాలు తెరిచే ఉన్నాయంటే అమ్మకాలు ఏ విధంగా ఉన్నాయో ఊహించుకోవచ్చు.

తెలుగు భాషా పరిరక్షణకు
2018 అంకితం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిజ్ఞ
విజయవాడలో పుస్తక మహొత్సవాన్ని ప్రారంభించిన వెంకయ్యనాయుడు

విజయవాడ: ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై 29వ విజయవాడ పుస్తక మహొత్సవాన్ని ప్రారంభించారు. విజయవాడలో జనవరి 1న ప్రారంభమైన ఈ వేడుకలలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజర య్యారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమా మహేశ్వర రావు, కొల్లు రవీంద్ర, విజయవాడ మేయర్ కోనేరు శ్రీధర్, జడ్పీ ఛైర్పెర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, కృష్ణా కలెక్టర్ బి.లక్ష్మీ కాంతం, విజ యవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు డి.అశోక్ కుమార్, ఎస్.వెంకటనారాయణ, మిగతా 2లో ▶

వేడుకల్లో వేటు

అక్కిరెడ్డిపాలెంలో వ్యక్తి దారుణ హత్య
పాత కక్షలతో కొట్లాడుకున్న స్నేహితులు
కత్తులతో దాడి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వారంతా మిత్రులు...కొత్త సంవత్సరానికి కలిసి స్వాగతం చెబుదామనుకున్నారు...కానీ అంతలోనే కలహాలు కమ్మేశాయి...అసలే తాగిన మత్తులో ఉన్నారా ! వెనకా ముందు ఆలోచించకుండా కొట్లాడుకున్నారు. దానికి తోడు ఉన్నట్టుండి కత్తులతో పొడుచుకున్నారు. ఈ మిగతా 2లో ▶

నాడు నకిలీ పోలీస్...
నేడు తాగుబోతు



సింహాచలంలో అర్ధరాత్రి డ్రైవర్ హల్‌చల్
బుల్లెట్‌పై చక్కర్లు కొడుతూ పలువురికి బెదిరింపులు
హడలెత్తిన మహిళలు

సింహాచలం,న్యూస్‌లీడర్: గత కొద్ది కాలం క్రితం నకిలీ పోలీసు అవతారమెత్తి సింహాచలం వాసుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఒక ప్రైవేట్ డ్రైవరు తాజాగా తాగుబోత అవతారంలో ప్రజలను హడలెత్తించాడు. వివరాల్లోకి వెళ్తే సింహాచలం ప్రాంతానికి చెందిన ఒక ప్రైవేట్ డ్రైవరు ఆదివారం రాత్రి పూటుగా మద్యం సేవించాడు. రాత్రి 11గంటల మిగతా 2లో ▶

ఫుట్‌బాల్ అసోసియేషన్‌లో
ముసలం

వర్గాలుగా విడిపోయిన సభ్యులు
అధ్యక్షుడు గోపాలకృష్ణ తీరుపై సర్వత్రా విమర్శలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. గోపాలకృష్ణ తీరుపై నానా టికీ విమర్శలు ఎక్కువైపో తున్నాయి. ఆయన ఒంటెద్దు పోకడ, నిబంధనల అతిక్రమణ, గ్రూపుల ప్రోత్సాహం పట్ల పలువురు విరక్తి చెంది అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధ మయ్యా రు. చాలా రోజుల నుంచి ఆయనతో సభ్యులకు వివాదాలు నడుస్తు న్నప్పటికీ తాజాగా అవి మరీ ముదిరి పోయాయి. అయితే ఈ విషయంలో పూర్తి తప్పిదం గోపాలకృష్ణదనే చెప్పు కోవాలి. ఫుట్ బాల్ అసోసియేషన్ నియమ నిబంధనలను ఆయన పూర్తిగా తుంగలోనికి తొక్కేయడం వలనే ఈ పరిస్థితి నెలకొందనేది నిస్సందేహం. ఆయన తీరును మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజిమెంట్

విశాఖపట్నం | మంగళవారం 2-1-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

వేడుకల్లో వేటు

(మొదటి పేజీ తరువాయి)

ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇంకొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అక్కిరెడ్డిపాలెం రామాలయం సమీపంలో ఎస్ కె కుమార్, ఎస్‌కె రహీం, వై రాజ్‌కుమార్, రోహిత్, ప్రసాద్‌లు బీర్లుతాగుతూ మద్యం మత్తులో ఒకరితో ఒకరు కలహించుకొన్నారు. పాత సంఘటనల నేపథ్యంలో వివాదం చెలరేగింది. ఇది కాస్త కొట్లాటకు దారితీసి కత్తులతో పొడుచుకొన్నారు. ఈ సంఘటనలో ఎస్‌కె కుమార్, ఎస్‌కె రహీంలు తీవ్రగాయాల పాలయ్యారు. వీరిని హుటాహుటిన కెజీ ఆసుపత్రికి తరలించగా సోమవారం ఉదయం ఎస్‌కె కుమార్ మృతిచెందాడు. అలాగే రహీం ప్రాణాపాయ స్థితినుంచి బయటపడినట్టు చెబుతున్నారు. ఈ మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు కారకులైన ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కొత్త ఏడాది వేడుకలను ఎంజాయ్ చేస్తున్న యువకుల మధ్య పాత కక్షలు పొడచూపడంతో దాడులకు తెగబడినట్టు పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.

తెలుగు భాషా పరిరక్షణ 2018 సంవత్సరం

(మొదటి పేజీ తరువాయి)

టి.మనోహర్ నాయుడు, కార్యదర్శి కె. లక్ష్మయ్య, ఎమ్మెస్కె విజయకుమార్ పాల్గొన్నారు. విజయవాడలోని తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నవ్యాంధ్ర పుస్తక సంబరాలు వేదికపై 2018 సంవత్సరాన్ని భాషా పరిరక్షణ సంవత్సరంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కనకదుర్గ దేవాలయం వేదపండితులు నూతన సంవత్సరం ఆశీర్వదించారు. సీ.ఎస్. దినేష్ కుమర్, డీజీపీ మాలకొండయ, రాష్ట్ర ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్. ఉన్నతోద్యోగులందరూ ముఖ్యమంత్రి చంద్ర బాబుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం నివాసం పక్కన నిర్మించిన మీటింగ్ హాలులో పెద్ద ఎత్తున అభిమానుల తరలివచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వెంకయ్యనాయుడు హర్షం

2018ను తెలుగు భాషా పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించడంపై ఉప ముఖ్యమంత్రి వెంకయ్యనాయుడు హర్షం వ్యక్తం చేశారు.సంగీతం, సాహిత్యం, పుస్తకాలు, అక్షరాలు ఎంతో ప్రాధాన్యమన్నారు. క్షరంకానిది అక్షరం, అటువంటి అక్షరం నుంచి భాషా వచ్చిందన్నారు. పుస్తకాల విలువ నవతరానికి తెలియాల్సి ఉందన్నారు.

ఇండిగో న్యూఇయర్ ఆఫర్

ఢిల్లీ: ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కొత్త సంవత్సరం సందర్భంగా విమాన టిక్కెట్లపై ఆఫర్ ప్రకటించింది. ఇండిగో వెబ్‌సైట్లో బుకింగ్ పోర్టల్‌లోని ధరల ప్రకారం ఢిల్లీ నుంచి లఖ్‌నవూకి టిక్కెట్ ప్రారంభ ధర రూ.1030గా, బాగ్డోగ్రా నుంచి గువహటికి ప్రారంభ ధర రూ.1005గా, కోయంబత్తూర్ నుంచి చెన్నైకి రూ.1095గా ఉంది. ప్రతి ప్యాసింజర్ కన్వీనియన్స్ ఫీజుగా రూ.200 అదనంగా చెల్లించాల్సి ఉంది. ఈ టిక్కెట్ ధరలు జనవరిలో బుకింగ్స్‌కు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. మరికొన్ని విమాన సర్వీసుల టిక్కెట్ ధరలు చెన్నై నుంచి బెంగళూరుకు రూ.1,120, చెన్నై నుంచి కోయంబత్తూరుకు రూ.1,148, ఢిల్లీ నుంచి జయపురకు రూ.1,176గా నిర్ణయించారు.

ఫుట్‌బాల్ అసోసియేషన్‌లో ముసలం

(మొదటి పేజీ తరువాయి)

నిరసిస్తూ ఇటీవల నెల్లూరులోని ఒక హెటల్‌లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో తీర్మానం కూడా చేశారు. ఈ సమావేశానికి పది జిల్లాలకు చెందిన ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు హాజరై ఆయన తీరును తప్పుబట్టారు. సంఘ సభ్యులు చెబుతున్న ప్రకారం ఆయన విధానం ఎంత స్మృతి మించిపోయిందంటే అసోసియేషన్‌తో సంబంధం లేకుండా తనుక తాను గానే ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించేంతటికి పెరిగిపోయింది. ఈ క్రమంలోనే ఈ నెల 3వ తేదీన విజయవాడలోని మైలవరంలో అన్ని జిల్లాలకు సంబంధించి సీనియర్ జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించేందుకు గాను అసోసియేషన్ నిర్ణయించింది. అయితే దానికి భిన్నంగా గోపాలకృష్ణ ఈ నెల 3వ తేదీన విశాఖలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్టు ప్రకటించడం పూర్తి వివాదాస్పదంగా మారింది. అసోసియేషన్ అధ్యక్షుని హెూదాలో ఉండి ఇలా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం పట్ల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే పలువురు ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షులు ప్రఫుల్ పటేల్, కార్యదర్శి కుషల్ దాస్, సహాయక ప్రధాన కార్యదర్శి టీఎంఆర్ మెహత, ఎస్ఏఏపీ ఛైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి, అధ్యక్షుడికి కూడా ఫిర్యాదు చేశారు. అసోసియేషన్ ఒక చోట కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఈయన ఇక్కడ వేరుగా నిర్వహించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకపోతే కర్నూలులో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరు కాకపోటవడం అనేది కూడా అసోసియేషన్ తీవ్రంగా పరిగణిస్తోంది. ఆయన లెక్కలేని తనానికి సరైన చర్య తీసుకునే యోచనలో ఉంది. ఈ మేరకు ఆయన షోకాజ్ నోటీసును కూడా జారీ చేశారు. ఏదేమైనా విశాఖలో గోపాలకృష్ణ వ్యక్తిగతంగా నిర్వహించాలనుకుంటున్న పోటీలు జరగకుండా చూడాలని పలువురు సంఘ సభ్యులు కోరుతున్నారు.

పీతాల్లా తాగేశారు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఒకటి డిపోలు ఉన్నాయి. గడిచిన ఏదాది చివరి నెలలో గ్రామీణ జిల్లాలో మద్యం అమ్మకాలు లిక్కర్ 18శాతం, బీరు అమ్మకాలు 30 శాతం పెరిగాయి. అలాగే అర్బన్ విషయానికి వచ్చే సరికి ఇక్కడ గల రెండు డిపోల్లో మద్యం అమ్మకాలు లిక్కర్ 46 శాతం, బీరు అమ్మకాలు 15శాతం పెరిగాయి. గడిచిన ఏడాది డిసెంబరు 28,29,30 తేదీల్లో విశాఖ అర్బన్ జిల్లాలో ఏకంగా రోజుకు ఏడు కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్ముడైందంటే మన మందుబాబుల ఎంతలా తాగేస్తున్నారో తెలుస్తోంది. బెల్టు దుకాణాలను ప్రభుత్వం నియంత్రిస్తున్నా వినియోగం ఎంత మాత్రం తగ్గడం లేదు. కోట్ల రూపాయలను మందుబాబులు విచ్చలవిడిగా ఖర్చు పెట్టేశారు. ఒక్క డిసెంబర్ నెలలో మొత్తం విశాఖ జిల్లాల్లో రూ.175.48 కోట్లు వ్యాపారం జరిగిది. ఒక సిటీలో రూ.75.48 కోట్లు, జిల్లాలో రూ.100 కోట్లు సేల్స్ జరిగాయి. అందునా న్యూ ఇయర్ అనే సరికి మందు లేకపోతే బండి నడవదు. దాంతో డిసెంబరు 31వ తేదీ ఒక్క రోజే రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఒక్కరోజుల్లో మొత్తం విశాఖ జిల్లాలో రూ.5 కోట్లు అమ్మకాలు జరిగాయి.

నాడు నకిలీ పోలీస్...
నేడు తాగుబోతు

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో వైష్ణవ స్వాములు నివసించే మధ్యవీధికి బుల్లెట్‌పై వెళ్లాడు. ఆ వీధిలో పలుమార్లు వాహనంపై చక్కర్లు కొట్టడంతో పాటుగా ఎంతో మందిపై బెదిరింపులకు దిగాడు. వాస్తవానికి అతడి జోలికి ఎవరూ వెళ్లకపోయినా అతడే కోరుండి కయ్యానికి కాలు దువ్వుతూ "నరుకుతా., చంపుతా" అంటూ ఎంతో మందిని బెదిరించాడు. న్యూ ఇయర్ కావడంతో ఆ సమయంలో మహిళలు కూడా వీధుల్లో ఉన్నారు. వారి పట్ల సదరు తాగుబోతు డ్రైవరు చాలా అసభ్యంగా ప్రవర్తించాడు. రాయడానికి వీలు లేని పదజాలంతో దూషించడమే కాకుండా మహిళలపై కూడా బెదిరింపులకు దిగాడు. దాంతో ఏం చేయాలో తెలియని మహిళలు భయాందోళనలతో ఇళ్లలోనికి పరుగులు తీసి తలుపులు బిడాయించుకున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఈ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమను రక్షించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

తెలుగు ప్రజల ఆకాంక్షలు నెరవేరాలి గవర్నర్

హైదరాబాద్: కొత్త ఏదాదిలో తెలుగు ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని గవర్నర్ నరసింహన్ అన్నారు. తెలుగు ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్‌లోని ప్రజా దర్బార్‌లో నాయకులు, ప్రభుత్వాధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, సామాన్య ప్రజలు, రాజ్‌భవన్ సిబ్బంది గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఏపీ శాసనమండలి మాజీ ఛైర్మన్ చక్రపాణి, మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు, పలువురు ఉన్నతాధికారులు గవర్నర్‌ను కలిశారు.





ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్, జిల్లా క్రీడా విభాగం సంయుక్తంగా నిర్వహించిన చిత్తరంజన్ రెండో హాకీ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో విజేతగా ఈస్ట్రన్ నేవల్ కమాండ్, రన్నరప్‌గా ఫ్రెండ్స్ హాకీ అసోయేషన్, మూడో స్థానంలో రెయిజింగ్ స్టార్ క్లబ్ నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గణబాబు, ఉక్కు సీఎండీ మధుసూదన బాబు విజేతలకు బహుమతులు అందించారు.

కొనసా...గుతున్న బీఆర్‌టీఎస్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ నగరంలో ట్రాఫిక సమస్యలను నివారించడానికి ఉద్దేశించిన బీఆర్టీఎస్ ప్రాజెక్టు ఇంకా అసంపూర్ణంగానే ఉంది. సుమారు 44 కిలోమీటర్ల నిడివితో, 450 కోట్ల ఖర్చుతో రెండు కారిడర్ల కింద రోడ్ల నిర్మాణం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు 2009 లో మొదలైంది. సింహాచలం కారిడర్ లో సుమారు 18 కిలోమీటర్లు, పెందుర్తి కారిడర్‌లో 25 కిలోమీటర్ల పొడవైన రోడ్లను ఈ ప్రాజెక్టు కింద నిర్మించవలసి ఉంది. అయితే ఇప్పటికీ పలు చోట్ల రోడ్ల నిర్మాణం పనులు పూర్తికాలేదు. ప్రాజెక్టు మొదలైన తొలినాళ్ళలో భూ సేకరణకు సంబంధించి పలు సమస్యలు తలెత్తాయి. రైల్వే, డిఫెన్స్ విభాగాలతో పాటు కొన్ని ప్రయివేటు స్థలాల సేకరణలో తీవ్ర జాప్యం జరిగింది. పాత అడవివరం, గోశాల మధ్య భూసేకరణలో అభ్యంతరాలు రావడంతో సుమారు రెండు సంవత్సరాల జాప్యం జరిగింది. తరువాతి కాలంలో వివాదం ముగిసినా, పనులు మాత్రం పూర్తి కాలేదు. బీఆర్టీఎస్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి జీవీఎంసీ రెండు ప్రయివేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ డవలప్‌మెంట్ ఏజెన్సీ (యుఎస్ టీడీఏ), రెండవది వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్. ఈ రెండు సంస్థలు బీఆర్‌టీఎస్ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక అంశాలతో కూడిన సమాచారం ఇవ్వవలసి ఉంటుంది. వీటితో పాటు వైజాగ్ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కన్సల్టెంట్ సంస్థ ఏఈసీఓఎం కూడా బీఆర్‌టీఎస్ ప్రాజెక్టును పరిశీలిస్తుందని జీవీఎంసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గతంలో కూడా బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు పనులను అధ్యయనం చేయడానికి 2016లో విశాఖ నుంచి ఒక బృందం అహ్మదాబాద్ నగరాన్ని సందర్శించింది. జీవీఎంసీ, ఏపీఎస్‌ఆర్టీసీ, సిటీ పోలీస్ విభాగాలకు చెందిన బృందం అహ్మదాబాద్ నగరంలో బీఆర్‌టీఎస్ పనులు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు వెళ్ళింది.

అక్కడ గమనించిన అంశాల దృష్ట్యా ఇక్కడి బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు పనుల్లో పలు మార్పులు చేపట్టారు. అది కొంతవరకు మంచి ఫలితాలను ఇచ్చింది. ఇప్పుడు తాజాగా రెండు సంస్థలతో కుదిరిన ఒప్పందం కారణంగా పనులు త్వరితగతిన పూర్తవుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టు స్థాయి పనులు 95 శాతం పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో నగరంలో బస్సు ప్రయాణాలు సాఫీగా సాగడానికి మార్గం సుగమం అయ్యి, ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయి.

15న బౌద్ధ మేళా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అనకాపల్లిలో గల బొజ్జన్నకొండ బౌద్ధరామం వద్ద బౌద్ధమేళా ఈ నెల 15న నిర్వహించనున్నట్టు విశాఖ బౌద్ధ సంఘాల సమఖ్య ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్, గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతా యన్నారు. బౌద్ధ పతాకావిష్కరణ భగవాన్ బుద్ధుని చరిత్ర, పుస్తకా విష్కరణ, క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతాయని తెలిపారు.

మిన్నంటిన సంబరం

- అంబరాన్నంటిన కొత్త సంవత్సరం సంబరాలు
- కుర్రకారు జోరు.. పబ్స్‌లో హుషారు
- హోటల్స్‌లో హంగామా
- కేరింతలతో 2018కి స్వాగతం



బీచ్ రోడ్డులో జనసందోహం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కొత్త సంవత్సరానికి విశాఖ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సంబరాలు అంబరాన్నంటాయి. కాలనీలు, ప్రధాన రోడ్లు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. హోటల్స్, సిటీ పబ్స్, కాలనీలో సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా కనిపించాయి. ఆటపాటలు, ఉర్రూతలూగించే మ్యూజిక్ మస్తీలో నగర యువత ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. నగరంలోని హోటల్స్, శివారు ప్రాంతాల్లోని రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన స్పెషల్ ఈవెంట్స్ ఆకట్టుకున్నాయి. కేరింతలు, ఆటపాటలతో హడావుడిగా కనిపించింది. వయోబేధం లేకుండా ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరం ఆహ్వాన వేడుకలు వైభవంగా జరిగాయి. నగర ప్రజలు 2018 సంవత్సరాన్ని ఆనందోత్సాహాల మధ్య స్వాగతించారు. సన్నిహితులు, బంధువులకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు. స్వీట్స్, కేక్‌లు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అర్ధరాత్రి దాటాక యువతీయువకులు కేరింతలు కొడుతూ కనిపించిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పండ్లు, పూల బొకేలకు విపరీతమైన గిరాకి ఏర్పడింది. పండ్ల దుకాణాలు, స్వీట్స్ షాప్‌లు, బెకరీలు రద్దీగా కనిపించాయి. 2018కు స్వాగతం చెప్పేందుకు నగర ప్రజలంతా ఉత్సాహంగా కనబరిచారు. అర్ధరాత్రి దాటేవరకు మేల్కొని ఉండి ఫోన్ల ద్వారా దూరప్రాంతాల్లో వున్న బంధువులు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తానికి ఈ కొత్త సంవత్సరం పండుగ చాలా వరకు ప్రశాంతంగానే సాగిపోయింది.



హోటల్లో నృత్యం చేస్తున్న దృశ్యం

ప్రగతి బాటలో పయనిద్దాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన వేళ అధికారులు, ప్రముఖులు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జీవీయంసీ కమిషనర్, వుడా వీసీ, జీసీసీ సీఎండీతో పాటుతో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖ, శాంతులతో వర్ధిల్లాలని, నూతన సంవత్సర వేళ ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.

నగరవాసుల సహకారం మరువలేనిది



విశాఖవాసులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. గత సంవత్సరంవలె 2018లో కూడా ప్రజలంతా వారివారి రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకుంటు న్నాను. జీవిఎంసీ సిబ్బంది, కార్మికు లు, కాం ట్రాక్టర్లు వారి కుటుం బసభ్యులు అందరికీ పేరుపేరున నూతనసంవత్సర శుభాకాంక్ష లు. ప్రజలంతా స్వచ్ఛ భారత్ యాప్ యాప్‌డౌన్‌లోడ్ చేసుకుని వారి అభిప్రా యాలను తెలపి విశాఖను స్వచ్ఛనగరాలలో ప్రథమస్థానంలో నిలపండి. రెవెన్యూరికవరీ, తడి పొడి చెత్త వేరుచేయడం, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు పూర్తిచేయడంలో విశాఖవాసుల సహకారం ఎల్లప్పుడూ అందించాలి

– జీవీఎంసీ కమీషనర్ హరినారాయణన్

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఉత్తరాంధ్రా వాసులందరికీ హృదయపూర్వక నూతన సంవత్సరశుభాకాంక్షలు. విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్‌అధారిటీ అభివృద్ధికి సహకరిస్తున్న సిబ్బం ది, బిల్డర్లు, రియల్టర్లు, కాంట్రాక్టర్లు వారికు టుంబసభ్యులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు. వుడా అధ్వ ర్యలో 2017లో గొప్ప వినూ త్న కార్యక్ర మాలు చేపట్టి దిగ్విజయంగా పూర్తిచే శాం. స్మార్ట్‌సిటీగా ప్రపంచగుర్తింపు పొందిన విశాఖలో టియూ142, హెలీటూరిజం వంటి గొప్ప ప్రాజెక్టులను 2017లో పూర్తిచేశాం. ప్రజల సహకా రం, పర్యాటకుల సందడి మరువ లేనిది. 2018లో మరిన్ని కొత్తప్రాజెక్టులు చేపడతాం. ప్రక్కరాష్ట్రాల నుంచి పర్యాటకుల తాకిడి పెరిగింది. విశాఖతోపాటు అరుకు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలు జిల్లాలో వుండడంవలన పర్యాటకు లు తాకిడి విపరీ తంగా పెరి గింది. ఐటీ హబ్ ఏర్పాటువలన వలసలు పెరిగాయి. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని నగరాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకువెళుతున్నాం

– వుడావీసీ బసంత్‌కుమార్

గిరిజన రైతుల అభివృద్ధే ధ్యేయం



గిరిజన రైతులకు, ముఖ్యంగా కాఫీ రైతులకు నూతన సంవత్సరం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. 2018లో గిరిజన రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం. గిరిజన రైతులు పడ్డ కష్టానికి ప్రతిఫలాన్ని అందిస్తాం. వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ బ్రాండ్ తీసుకు వస్తాం. ముఖ్యంగా కాఫీ రైతులను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం.

– గిరిజన సహకార సంస్థ సీఎండీ రవిప్రకాష్

విద్యార్థులకు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం పురస్కరించుకొని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. విద్యార్థులంతా ఉన్నత అధిరోహించాలి. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా మెరుగైన విద్యాబోధన చేస్తాం.

– జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి

ఆలయ అభివృద్ధికి కృషి



కొత్త సంవత్సరంలో కనకమహాలక్ష్మి అమ్మవారి దయ అందరిపై ఉండాలి. అమ్మవారి అనుగ్రహం, భక్తుల సహకారంతో 2018లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా. అమ్మవారి ఆలయంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అష్టదళ పద్మారాధన పూజకు విశేష ఆదరణ లభిస్తోంది. గత ఏడాది అమ్మవారి దత్తత దేవాలయమైన అంబికాబాగ్ రామాలయాన్ని ఎంతో అభివృద్ధి చేసాం. గర్భాలయాన్ని, మండపాన్ని ఏర్పాటుచేసాం. సంపత్ వినాయక దేవాలయం వ్యవస్థాప ట్రస్టీ రాజేశ్వరన్ సహకారంతో రాజగోపురాన్ని నిర్మిస్తున్నాం. ఈ యేడాది దాతల సహకారంతో ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. నూతన సంవత్సర వేళ ప్రజలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

– కనమహాలక్ష్మి దేవాలయం ఈఓ. జ్యోతి మాధవి

ఆలయాలకు పోటెత్తిన భక్తజనం





డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: నూతన సంవత్సర వేడుకలు పురష్కరించుకున్న సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుండి నగరంలో ప్రముఖ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆశీలమెట్ట సంపత్ వినాయక టెంపుల్, ఈస్ట్ పాయింట్ కాలనీ షిర్డిసాయి ఆలయం, సింహాచలం శ్రీనృసింహ దేవాస్థానం, కనకమహాలక్ష్మి దేవాస్థానాలు భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించాయి. ముందురోజు నుంచే ఆలయాలు నూతన ముస్తాబుతో అలకరించబడ్డాయి. ప్రత్యేక పూలతో, లైటింగ్‌లతో అందంగా తీర్చిదిద్దారు. సాధరణ భక్తులతో పాటు అధికారలు, రాజకీయనేతలు, ప్రముఖులు దర్శించుకున్నారు. సంపత్ వినాయగిరిలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై స్వామి దర్శించుకున్నారు. సంపత్ వినాయక్ టెంపుల్ ఆలయ ఈవో జ్యోతి మాధవి, అధికారులు కలెక్టర్‌కు ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పూజలు చేశారు. ఆయనతో పాటు సీఎంఆర్ మావూరి వెంకటరమణ, ఎస్‌బిఐ మాజీ డైరక్టర్ నాని, విజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పూజలు చేశారు. అయితే ప్రభుత్వం అధికారంగా పూజలు నిర్వహించకూడదు అని ఇచ్చిన ఆదేశాలు మేరకు నామమాత్రపు పూజలుతో భక్తులకు దర్శనం కల్పించారు. 2107 ఏదాదికి విడ్కోలు చెబుతూ నూతన సంవత్సరం 2018కు స్వాగతం పలుకుతూ ఏదాది అంతా శుభిక్షంగా, అందరికి మంచి జరగాలని కోరుతూ భక్తుల దేవుళ్ళను దర్శించుకున్నారు.

తీపిలేని చంద్రన్న కానుక

సింహాచలం న్యూస్‌లీడర్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుక తీపికి దూరమయ్యింది. అడవివరంలో ఉన్న 4 డిపో లలో బెల్లం ఇవ్వలేదు. దీనితో పేదప్రజలు చాలా నిరాశతో వెనుతిరుగుతున్నారు. వెంటనే ప్రభుత్వం ప్రకటించిన సరుకులు అన్నిటి తో పాటు బెల్లంకుడా అందచేయాలని, రేషన్ కార్డు దారులు కోరుతున్నారు. గత ఏదాది ఇచ్చిన మాదిరిగానే సంక్రాంతి కానుకలు ముందుగా అందజేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



కేఎన్‌ఆర్ ట్రస్ట్ బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న కందుల నాగరాజు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కేఎన్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల పేదలకు అందిస్తున్న బియ్యం పంపిణీ సోమవారం జరిగింది. అల్లిపురం కెఎన్‌ఆర్ నివాసం దరి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ తన జీవితాంతం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెటుకున్నానని, దానికి తన కుటుంబం మొత్తం సహాయసహాకారం అందించడం మరింత సేవ చేసేందుకు అవకాశం లభించిందన్నారు. ప్రతి నెల రేషన్‌తో పాటు కెఎన్‌ఆర్ ట్రస్ట్ పేరుతో పేద వదువులకు తాళిబొట్లు, చీర, పసుపు కుంకమ, అందిస్తున్నామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టానని అన్నారు. శ్రేయభిలాషులకు, మిత్రలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నలినీదేవీ, కేదార్‌నాథ్, బద్రీనాథ్, స్వాతి, సుప్రియ తదతరులు పాల్గొన్నారు.

కళను కాపాడుకుందాం.. కళాకారులను బతికిద్దాం

శ్రీరాములనాయుడు పౌరాణిక కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు



కళాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: మరుగున పడిపోతున్న పౌరాణిక, పద్య నాటక కళలను బ్రతికించు కోవాలంటే కళాకారులను కాపాడుకోవలసిన అవసరముందని ఉత్తరాంధ్రా పౌరాణిక కళాకారుల సంక్షేమసంఘం అధ్యక్షుడు బడే శ్రీరాములనాయుడు అన్నారు. సోమవారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ భాషాసాంస్కృతికశాఖ సౌజన్యంతో పౌరాణిక కళాకారుల సంక్షేమసంఘం ప్రథమవార్షికోత్సవం ఏర్పాటుచేశారు. ఉత్తరాంధ్రా జిల్లాలకు చెందిన పలువురు కళాకారులకు ఏకపాత్రాభినయం, యుద్ధసన్నివేశాలు, పౌరాణిక పద్యగానం వంటి వివిధ రకాలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళల మీద మక్కువతో కళాకారులంతా ఇదేవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం గుర్తించి పౌరాణిక కళాకారులకు చేయూతనివ్వాలన్నా రు. కార్యదర్శి వంకాయల మారుతీప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి సినిమారంగం ఒకప్పటి నాటకాల నుంచే ఆవిర్భవించిందన్నారు. పౌరాణిక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మన తెలుగుకళాకారులను కాపాడుకోవలిసిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. ఏపీ బాషాసాంస్కృతికశాఖ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోశాధికారి మెట్ట దామోధరరావు అధికసంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు. సుప్రసిద్ధ పౌరాణిక నటులు గుంట్రెడ్డి బలరాంస్వామి, కన్జ్యూమర్‌కోర్టు మెజిస్ట్రేట్ గంటా అప్పలనాయుడు, ప్రఖ్యాత నటీమణి కిలారి లక్ష్మీ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.



పోటీలో ఒక దృశ్యం

ఏటీఎంల మొరాయింపులతో ఖాతాదారులుకు తప్పని ఇక్కట్లు



ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పనిచేయని ఏటీఎం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పండుగ సమయాల్లో కూడా ఎస్‌బీఐ ఏటీఎంలు మొరాయించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది రోజులుగా ఆర్‌టీసీ కాంప్లెక్స్‌లో వున్న ఎస్‌బిఐ ఏటీఎం ఔట్ ఆఫ్ సర్వీస్ బోర్డులు మాత్రమే దర్శనమివ్వడంతో వినియోగదారులుకు నిరుత్సాహం ఎదురౌవుతున్నాయి. ఆర్‌టిసీ కాంప్లెక్స్‌లో మాత్రమే కాకుండా నగర వ్యాప్తంగా ఏటీఎంలు పనిచేయకపోవడంతో ఎస్‌బీఐ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక సంఖ్యలో ఏటీఎంలు వున్నప్పటికి చాలా చోట్ల పనిచేయని ఏటీఎంలు ఎక్కువగా దర్శనమిస్తు న్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం బ్యాంకు ఖాతాదారులకు ప్రతి విషయంలో కూడా వడ్డెన విధించి నడ్డివిరగొడుతుంటే, మరో పక్క సేవలు మాత్రం అంతంత మాత్రంగానే వున్నాయని ఖాతాదారులు విస్తూపోతున్నారు. ఏయూ, దొండపర్తి, కంచరపాలెం, చినవాల్తేర్, తదితర ప్రాంతాల్లో పనిచేయడం లేదు. ఇప్పటికైనా ఖాతాదారుల పానాల్టీలపై చూపే శ్రద్ధ సేవలందించడంలో చూపించాలని పలువురు కోరుతున్నారు.

ఎస్టీలో చేర్చకపోతే ఉద్యమిస్తాం

ఆరో రోజుకు చేరిన రిలేనిరహార దీక్ష



నినాదాలు చేస్తున్న మత్స్యకారులు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: 60 ఎళ్ళుగా వెనకబడి వున్న మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్షలు సోమవారం ఆరోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉమ్మడి మహేష్, గరికిన అనిల్ ఆధ్వర్యంలో ఆరోవ రోజు రిలేనిరహార దీక్ష జరిగింది. ఈ మేరకు మాజీ కార్పోరేటర్, మత్స్యకార నాయ కులు బడ్డా నీలకంఠం మాట్లాడుతూ విద్య, వైద్య, ఆర్థికం గా ఎంతగానో వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చావలిసిన అవసరం వుందన్నారు. వేటలే సరుకు వస్తేనే ఉపాధి అని లేకుంటా పస్తులు గడిపి నిరంతరం ప్రాణాలను పణంగా పెట్టే మత్స్యకారులకు ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. శ్రీకాకుళంలో నేటికి దీక్ష చేపట్టి 22 రోజులు పూర్తిఅవుతున్న ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణమన్నారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు అర్హత వున్న మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనేక ప్రభుత్వాలు తమని ఓటు బ్యాంకు మాత్రంగానే చూస్తు మోసం చేస్తున్నాయని అన్నారు. తమ ఓర్పును చేతకానితనంగా చూస్తే వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు గంటా పాపారావు, కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు చేయూత నివ్వాలి

బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ రవికుమార్



అప్పారావును సన్మానిస్తున్న రవికుమార్

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రభుత్వం కళాకారులకు చేయూత నివ్వాలని జాతీయ అవార్డు గ్రహీత, బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ ఆర్. రవికుమార్ కోరారు. సోమవారం శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ఆధ్వర్యంలో కళాకారుడు ఉప్పాడ అప్పారావును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పౌరాణిక పద్యనాటిక కళాకారుల సంక్షేమ సేవాసంఘం నిర్వాహణలో జరిగిన పౌరణిక ఏకాపాత్రాభినయ పోటీలలో శ్రీకృష్ణుడి వేషధారణతో మొదటిబహుమతి పొందిన అప్పారావును సన్మానించామన్నారు. మహారాణి పేట పకృతి చికిత్సాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మజ్జిరమేష్ నాయుడు, ఎల్. అప్పలనాయుడు, యు. శివ, సూర్యనారాయణ, సుధాకర్, వంశీ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు పుష్యమాసం శుక్లపక్షం
పూర్ణిమ ఉ. 7:55 వరకు
బ.పాడ్యమి తె. 4.08వరకు
(మర్నాడు సూ.ఉ.కి ముందు)
ఆర్ద్ర ప. 11.40 వరకు
వర్జ్యం. రా. 10.10ల. 11.34 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము: రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా: మ. 2-42 నుండి 4-24 వరకు

పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం

పెట్టుబడుల కోసం ప్రభుత్వం పడుతున్న ఆరాటం తీవ్రమైన వ్యామోహంగా మారిందనడానికి ఇది మరో నిదర్శనం! చిన్న మొత్తాలను వివిధ రకాల పొదుపు పథకాలలో జమ చేస్తున్న ఖాతాదారులకు లభిస్తున్న 'వడ్డీ'ని కేంద్రప్రభుత్వం బుధవారం తగ్గించడం ఈ నిదర్శనం. 'వడ్డీ' శాతాలను తగ్గించాలన్నది 'ప్రపంచీకరణ' నెలకొల్పిన స్వేచ్ఛావాణిజ్య వ్యవస్థ - మార్కెట్ ఎకానమీ -లో నిహితమై ఉన్న అత్యాశ.. నామమాత్రపు పెట్టుబడులను పెట్టి, అనేక సందర్భాలలో నామమాత్రపు పెట్టుబడులను పెట్టి వినియోగదారులను మభ్యపెట్టి, అవసరం లేని వస్తువులను అవసరం ఉన్నట్టుగా భ్రమింపచేసి, వాటిని అమ్మి అమిత లాభాలతో తమ పొట్టలను నింపుకుంటున్న 'బహుళ జాతీయ వాణిజ్య సంస్థల' వారు వారి స్వభావాన్ని వంటపట్టించుకున్న ఇతర వాణిజ్య పారిశ్రామికవేత్తలు 'వడ్డీ'లు తగ్గిపోవాలని నిరంతరం వాంఛిస్తున్నారు! 'బ్యాంకుల' నుంచి తక్కువ వడ్డీలకు కోట్ల రూపాయలు ఋణాలు పొంది ఉత్పత్తులను తద్వారా స్థూల జాతీయ ఉత్పత్తిని పెంచుతున్న వారికి మాత్రమే 'రిజర్వ్‌బ్యాంక్' తగ్గిస్తున్న వడ్డీలు లాభదాయకం! నిరంతర శ్రమార్జితమైన ఆదాయంలో కొంత పొదుపుచేసి బ్యాంకులలో దాచుకుంటున్నవారికి 'వడ్డీ' పెరగడం వల్ల మాత్రమే మేలు కలుగుతోంది! కానీ 'ప్రపంచీకరణ' మొదలయినప్పటి నుంచి 'రిజర్వ్ బ్యాంక్' వారు కేంద్రప్రభుత్వం వారు కలసికట్టుగా 'రెపో' రేట్లను 'రివర్స్ రెపో' రేట్లను తగ్గిస్తున్నారు. రిజర్వ్‌బ్యాంకు వద్ద వాణిజ్య బ్యాంకులు తెచ్చుకొనే ఋణాలపై చెల్లించ వలసిన 'వడ్డీ'కి "రెపో" అన్న నామకరణం జరిగి ఉంది! వాణిజ్య బ్యాంకువారు 'రిజర్వ్‌బ్యాంక్' వద్ద అట్టిపెట్టే నిధులపై లభించే 'వడ్డీ'కి "రివర్స్ రెపో" అని పేరు పెట్టారు. సామాన్యులకు అర్థం కాని పదాలు ఇవి! అర్థమయ్యేటట్టయితే ఆర్థికవేత్తలకు పని ఉండదు మరి! అందువల్ల 'రిజర్వ్‌బ్యాంక్' వారు వడ్డీలను తగ్గించినప్పుడల్లా వాణిజ్యబ్యాంకులు కూడ వడ్డీలను తగ్గిస్తున్నాయి! ఫలితంగా వాణిజ్య బ్యాంకులలో అప్పులు సులభంగా దొరికి పెట్టుబడులు పెరుగుతాయట! ఇళ్లు కట్టుకునేవారికి తక్కువ వడ్డీలకు అప్పులు దొరుకుతాయన్నది ప్రచారం. వాణిజ్యబ్యాంకులలో జమ అయ్యే మొత్తాలకు, వాణిజ్య బ్యాంకులు ప్రదానం చేస్తున్న అప్పులకు ఈ 'వడ్డీల' తగ్గింపును పరిమితం చేసినట్టయితే సామాన్యులకు కొంతైనా ఊరట కలుగుతుంది. కానీ 'పోస్ట్ ఆఫీస్'లలోను ఇతర ఆర్థిక సంస్థలలోను పొదుపు ఖాతాలలో డబ్బు దాచుకుంటున్న కోట్లాది సామాన్య జనాలకు చెల్లించే వడ్డీని కూడ ప్రభుత్వాలు ఏళ్ల తరబడి తగ్గించివేశాయి. బుధవారం నాడు ఈ పొదుపు ఖాతాదారులకు లభించే వడ్డీ మరోసారి తగ్గిపోవడం "బోడి గుండుపై తాటిపండు పడడం" వంటిది. ఈ వైపరీత్యానికి ఒడిగట్టిన కేంద్రప్రభుత్వంపట్ల చిట్టిపొట్టి పొదుపు ఖాతాదారులు నిరసనలను నిగిడించడం ఖాయం! నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ - జాతీయ స్థాయి పొదుపుపత్రం -, 'పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్' - సర్వజన భవిష్యనిధి -, మన్త్లీ ఇన్‌కమ్ స్కీమ్ - నెలసరి ఆదాయం పథకం -, వంటి ప్రధాన పథకాలతో సహా అన్ని పొదుపు పథకాల ఖాతాదారులకు లభించే వడ్డీని ప్రభుత్వం "ఒక శాతంలో ఐదవ వంతు మేర" తగ్గించి వేసింది. ఇలా తగ్గించడం సామాన్యులు సంక్షేమ వ్యవస్థతో భాగస్వాములై నష్టపోతారు! బ్యాంకుల 'వడ్డీ' తగ్గడం వల్ల పెట్టుబడులు పెరుగుతాయన్న సూత్రం కూడ ఈ సంక్షేమ ఖాతాలకు వర్తించదు! ప్రపంచీకరణ ప్రభావిత ఆర్థిక విధానాలు 'స్థూల జాతీయ ఉత్పత్తి' - గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్ - జిడిపి - పెరగడానికి దోహదం చేసి ఉండవచ్చు! కానీ 'సర్వజన భాగస్వామ్య' - ఆల్ ఇన్‌క్లూసివ్ - ప్రగతికి ప్రపంచీకరణ గొడ్డలిపెట్టుగా పరిణమించడం ప్రచారం కాని వైపరీత్యం! ఇరవై రెండుశాతం సంపద ఒక్కశాతం సంపన్నుల వద్ద పోగుపడింది, డెబ్బయి ఐదు శాతానికి పైగా 'జాతీయ ఆదాయం' ఇరవై ఐదు శాతం ప్రజలకు దక్కిపోతోంది! ప్రపంచీకరణను మనదేశంలో వ్యవస్థీకరించిన మాజీ ఆర్థికమంత్రి, మాజీ ప్రధానమంత్రి మన్‌మోహన్‌సింగ్ ఆర్థిక విధానాలకు ప్రస్తుత కేంద్రప్రభుత్వం "చిత్తశుద్ధి"తో అమలు జరుపుతోంది. పొదుపు పథకాలపై వడ్డీని తగ్గించడం ఇందుకు మరో నిదర్శనం! 'ప్రపంచీకరణ' మొదలయ్యేనాటికి 'ఉద్యోగుల భవిష్య నిధి'పై 'సార్వజనిక భవిష్యనిధి'పై ఖాతాదారులకు పదకొండు శాతం, పది శాతం వడ్డీ లభించడం చరిత్ర.. బ్యాంకు వడ్డీ తగ్గడంవల్ల అప్పులు తీసుకునేవారి సంఖ్య పెరుగుతుంది. దీనివల్ల చెలామణిలోని ద్రవ్య పరిమాణం పెరిగి పెట్టుబడులు పెరుగుతాయట! పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తులు పెరుగుతాయి! కానీ దీనివల్ల వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం కూడ పెరుగుతోంది! పెట్టుబడులు పెరగడం కొందరికే లాభం, ధరలు పెరగడం అందరికీ నష్టం! అందువల్ల నిజమైన ప్రగతి 'స్థూల జాతీయ ఉత్పత్తి' మాత్రమే గీటురాయి కాదని గతంలో సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించి ఉంది. ధరలు, ద్రవ్యోల్బణం పెరగని రీతిలో పెట్టుబడులను పెంచడం 'ప్రపంచీకరణ' ఆర్థికవేత్తలకు తెలియని విద్య. ఏమయినప్పటికీ పొదుపుఖాతాలపై వడ్డీని తగ్గించడంవల్ల పెట్టుబడులు పెరగవు.. "పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం" వంటి ఈ చర్యను కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలి!

స్మార్ట్ ఫోన్ల సమాజం



కాళ్లు చేతులూ కండ్లూ చెవులూ లేని వారున్నారు. సెల్లేనివారు అరుదు. అది అమ్మానాన్నల, భార్యాభర్తల, సంతాన స్థానాలను ఆక్రమించి భ్రష్టు పట్టించింది. మానవ శరీర బాహ్యాభాగమైంది. చివరికి మనిషే మొబైల్లో దూరాడు.

స్మార్ట్ ఫోన్లలో సామాజిక మాధ్యమాలు: కంప్యూటర్ సౌకర్యాలుగల మొబైల్ ఫోన్‌ను స్మార్ట్ ఫోన్ అంటారు. నేటి విద్యార్థులు, యువత గంటకు 10సార్లు సెల్ ఫోన్ చూస్తారని పరిశోధనలో తేలింది. ప్రపంచ వ్యాపితంగా యువకులు సామాజిక మాధ్యమాలకు బానిసలు. స్మార్ట్ ఫోన్లతో సమాచార సామర్థ్యం, నైపుణ్యత పెరుగుతాయి. అరబ్ వసంత విప్లవం, నిర్భయ నిరసనలు, ప్రజాసంఘాల ఆందోళనా కార్యక్రమాలలో సామాజిక మాధ్యమాలు ప్రధానపాత్ర పోషించాయి. మాధ్యమాల ప్రభావాల అధ్యయనం, విశ్లేషణల అమెరికన్ సంస్థ 'కామ్స్కోర్' 2017 నివేదికలో, పెద్దలు సగం మొబైల్ వీక్షణ సమయాన్ని మొబైల్ యాప్స్‌లో గడుపుతున్నారని పరిశోధనా నిర్దేశకుడు డేవిడ్ గిన్స్బర్గ్, శాస్త్రజ్ఞుడు మొయిర ఐర్క్ సూత్రీకరించారు. ఫేస్‌బుక్‌లో ప్రయోజనంలేని వాదసంవాదాలు, చర్చలు వ్యసనంగా మారాయి. రాత్రంతా ఈ రాచకార్యాలు కొనసాగుతాయి. సమయ సదుపయోగ జ్ఞానముండదు. ఈ వ్యసనం ఓపీయం, హెరాయిన్ల కంటే ఎక్కువ మత్తుల్లో ముంచుతుంది. భ్రమల్లోపడి నిస్సార అంశాలపై అనుత్పాదక ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు. మానవీయత మాయమవుతోంది. కండ్లముందే పిల్లలు చెడిపోతున్నారు. అసాంఘిక, అశ్లీల మాధ్యమ సాధనాలను, అంతర్జాలాన్ని ఆవిష్కరించి జనాల మీదికి వదిలిన శాస్త్రజ్ఞులకు మానవత్వ, సమాజ వినాశనాలు పట్టవు. ధనసంపాదనే వీరి లక్ష్యం.


స్మార్ట్ ఫోన్ల ప్రభావం: మొబైల్ ఫోన్ల అతి వినియోగంతో అలసట, తలనొప్పి, నిద్రలేమి, మతిమరుపు, చెవుల గింగుర్లు, నడుము, కీళ్ళ నొప్పులు వస్తాయి. స్మార్ట్ ఫోన్లతో ఉద్యోగ, వ్యక్తిగత జీవితాలు కలగాపులగమయ్యాయి. ప్రయివేట్ కంపెనీలలో ఈ జీవితాల విభజనరేఖ ఉండదు. ప్రభుత్వ ఉద్యోగాలలో వ్యక్తిగత జీవితాలు ఉద్యోగసమయాలలో కొనసాగుతాయి. పనివేళల్లో, సమావేశ సమయాల్లో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు ఫోన్లలో లీనమవుతున్నారు. ఉద్యోగుల సంభాషణ ముగిసేటప్పటికి ముందున్న కంప్యూటర్ ఆగిపోతుంది. మరలా వేళ్ళ గుర్తులేసి ఆన్ చేయాలి. ఈ సహస్రాబ్ది తరం మనస్తత్వం బతకడానికి పనిచేయడం కాకుండా పనిచేయడానికి బతకడంగా మారింది. స్మార్ట్ ఫోన్లు ఉద్యోగులను తికమక పెట్టి పరధ్యానంలో ముంచి ఉత్పాదకతను తగ్గిస్తున్నాయని అవి లేనప్పుడు ఉత్పాదకత 26శాతం పెరిగిందని అమెరికా కాస్పర్కి ప్రయోగశాల రుజువుచేసింది. ఉత్తమ సేవలందించి సంస్థల ప్రతిష్ఠ నిలపడానికి స్మార్ట్ ఫోన్ వినియోగ విధానాన్ని అమలుచేయాలి. ఉద్యోగ సమయాల్లో స్మార్ట్ ఫోన్ల వాడకాన్ని నియంత్రించాలి.

మాధ్యమాలతో మానవ ప్రవర్తన: సామాజిక మాధ్యమాలతో సమస్యాత్మక ప్రవర్తన, స్పందనా ప్రతిస్పందనలు, అతి కాలయాపన సామాజిక మాధ్యమాల వ్యసనం. సామాజిక మాధ్యమాలకూ రెండు పార్శ్వాలున్నాయి. కాలయాపన, పరధ్యానం, తప్పుడు అంచనాలు, అవాస్తవ ఆకాంక్షలు, సామాజిక ముసుగు, అణచివేత ఒకవైపు. ప్రపంచ అనుసంధానంతో జ్ఞానసముపార్జన, వ్యాపారాభివృద్ధి, నూతన సంబంధాలతో వ్యక్తిగత ప్రగతి, సమాజాభివృద్ధి అవకాశాలు మరోవైపు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్లతో కంప్యూటర్ల పని సాధ్యం. ఫోన్ చూడకపోతే ఏదో కోల్పోతామన్న భయంతో దానికి బందీలై విధులను, ఉద్యోగాలను అశ్రద్ధ చేస్తున్నారు. భార్యాబిడ్డలతో గడపరు. దాంపత్య జీవితానికీ దూరమవుతున్నారు. మనుషుల మనస్తత్వం, ప్రవర్తన, విద్య, సమాచార నైపుణ్యతలు, సామాజిక సంబంధాలు, అనుభవాలు దిగజారాయి. సామాజిక మార్పిడి సిద్ధాంతం మందగించింది. సామాజిక అభిజ్ఞ సిద్ధాంతం పతనమైంది. వృత్తి ప్రాధాన్యతలు మారాయి. పరస్పర ప్రభావాలకు గురై కల్పితాలలో ఊహలలో కూరుకుపోయారు. ఇతరులు మనకంటే పరిపూర్ణ జీవితాలు గడుపుతున్నారన్న భ్రమలో మెరుగైన జీవితాల వేటలో విలువైన సమయం వృధా అవుతున్నది. చాలామంది సామాజిక మాధ్యమాలలో ఇరుక్కొని ధన మాన ప్రాణాలు కోల్పోయారు. నిజానికి ప్రపంచంలో ఎవరి జీవితమూ సంపూర్ణం కాదు. ఒక్కొక్కరి జీవితం ఒక్కొక్క జీవనశైలిలో ఉంటుంది. మాధ్యమాలలో పొగడ్తలను చూసి తీవ్ర మోహాన్ని పెంచుకుంటారు. ఎవరో ఆదర్శంగా ఉన్నారని భ్రమించి అనుకరించి జీవితాలను కోల్పోతారు. పరులతో పోలిక పోటీలతో ఆతురత పత్తిడి మానసికాందోళన పెరుగుతాయి. మానసిక, ఆర్థిక, సామాజిక ఆరోగ్యాలు చెడి ఆత్మవిచ్ఛిత్తికి, ఆత్మహత్యలకు దారితీస్తుంది.

ఫేస్ బుక్‌లో లైకులు మన సామర్థ్యానికి కొలబద్ద కాదు. మా నాన్న చనిపోయాడన్న సమాచారాన్ని వందలమంది లైక్ చేశారు. దినచర్యను మార్చుకొని అవకాశాలను వినియోగించుకుంటూ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ పొదుపుగా ఖర్చుపెడుతూ మరింత కష్టపడటమే కలల సాకారానికి మార్గం. సామాజిక మాధ్యమాలు అహంకార సాధనాలు కారాదు. అందిన సమాచారాన్ని విశ్లేషించి సరైందని నిర్ధారించుకొని ఇతరులతో పంచుకొని సామూహిక, సామాజిక ప్రగతికి దోహదపడాలి. పరుల ప్రాపకాన్ని పొందాలి. వైవిధ్యంగా ప్రవర్తించి ఎదిగినవారి జీవితాలను అధ్యయనం చేయాలి. సొంత ప్రతిమను నిర్మించుకోవాలి. సౌకర్యం చావుకు అసౌకర్యం సృజనాత్మకతకు దారితీస్తాయని ఫ్రెంచ్ రచయిత, కళాకారుడు జీన్ కాక్టో అన్నారు.

పరిష్కారం: ఫ్రాన్స్ పాఠశాలల్లో విద్యార్థులకు మాధ్యమ పరికరాలను నిషేధించారు. మన దేశంలో కొన్ని పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో విద్యార్థినులకు మాత్రమే మొబైల్ ఫోన్లను నిషేధించారు. బహుళప్రయోజన పరికర వినియోగాన్ని పెద్దలకు కొనసాగిస్తూ పిల్లలకు నిషేధించడం సమంజసమా? సాంకేతికత దురుపయోగాన్ని అరికట్టాలి కాని ఫోన్లను నిషేధించి ప్రయోజనం లేదు. హింస, అసభ్య దృశ్యాలు, అసత్య ప్రచార ప్రకటనలకు భయాందోళనలు చెందినా పిల్లలకు నేర్చుకునే అవకాశాలు, క్రియాశీలత మెరుగుపడతాయని తల్లిదండ్రుల ఆశ. 16ఏండ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల అనుమతితో సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉండాలి. 8ఏండ్ల పిల్లలు యు ట్యూబ్‌లో, వీడియో ఆటలలో మునుగుతున్నారు. పేదల పిల్లలే ఈ వ్యర్థవ్యాపకంలో నిష్ప్రయోజనంగా సమయాన్ని కోల్పోతున్నారని సర్వేలలో తేలింది. రెక్కాడితే గాని డొక్కాడని శ్రమజీవులకు పిల్లలపై శ్రద్ధ పెట్టగల సమయముండదు. ఈ వ్యసనం కొత్త మత్తుకు రహదారి అని పేదలకు తెలియదు. అందువలన ప్రయోజనాలను పొందుతూనే పరధ్యానాలను నివారించే మాయజాలాన్ని కనుగొనాలి. స్మార్ట్ ఫోన్లలో మన సమయాన్ని హరిస్తున్న అనవసర వెబ్ సైట్లను నిషేధించవచ్చు. లేదా పరిమితం చేయవచ్చు. వర్చువల్ ప్రయివేట్ నెట్వర్క్, ఫైర్ వాల్స్, కంటెంట్ ఫిల్టర్స్, బ్లాకింగ్ టూల్స్ ఉపయోగించి అనవసర, అపాయకర సమాచారాలను అరికట్టవచ్చు. అభ్యంతర అంతర్జాల అంశాలను మొబైల్ ఫోన్ల నుండి తొలగించవచ్చు.

బుద్ధుడు సందేశాలు



సిద్ధార్థునికి స్వార్థం లేదు

అప్పుడు సిద్ధార్థుడు భార్యను ఎంచుకొన్నాడు. యశోధరను వరించాడు. ఆమె కోలీ రాజపుత్రి. ఇద్దరికీ వివాహం నిశ్చయమయ్యింది. సిద్ధార్థునకు యశోధర యందు రాహులుడనే కుమారుడు జన్మించాడు. రాహుల అంటే శృంఖల, బంధనం. తన కుమారునికి వారసుడు పుట్టినందుకు శుద్ధోదనుడు సంతోషించాడు. "నేను రాకుమారుని ప్రేమించినట్లుగానే సిద్ధార్థుడు తన పుత్రుడిని ప్రేమిస్తాడు. ఇది అతడిని సంసారానికి బంధించి ఉంచుతుంది. శాక్య రాజ్యం నా వంశస్థుల అధీనంలోనే ఉంటుంది". అని రాజు భావించాడు.

సిద్ధార్థునికి స్వార్థం లేదు. తన సంతానాన్ని సమస్త ప్రజలను ఆయన ఒకటిగానే పరిగణించాడు. ధర్మానుసారం విధులను నిర్వహించాడు. పవిత్ర గంగా జలాలలో స్నానంచేసి శుద్ధి చేసుకొన్నాడు. తమ పిల్లలకు సుఖాన్నివ్వాలని తండ్రులు ఎలా వాంఛిస్తారో అలాగే సిద్ధార్థుడు లోకానికి శాంతి సౌభాగ్యాలు ఇవ్వాలని తపించేవాడు. సకల ఐశ్వర్య భోగాలతో సంపన్నమైన ఒక రాజ భవనాన్ని సిద్ధార్థునికి తండ్రి బహూకరించాడు. తనయుడు సుఖ సంతోషాలతో ఉండాలని తండ్రి కోరిక. అందువలన దుఃఖ కారణమైన దృశ్యాలు అతని కంటబడకుండా జాగ్రత్త తీసుకొన్నాడు. కష్టాలు, కన్నీళ్లు సిద్ధార్థుని తాకరాదు. లోకంలో పాపం, దుఃఖం, దారిద్ర్యం, చెడు ఉన్న సంగతే ఆయన చెవిన పడరాదని తండ్రి శాసించాడు. అయితే బంధించిన ఏనుగు అడవిలో విహరించాలని అదుర్దా పడినట్లుగా రాజకుమారుడు ప్రపంచాన్ని చూడాలని కుతూహల పడ్డాడు. అనుమతి కోసం తండ్రిని అర్థించాడు. శుద్ధోదనుడు కొడుకు ముచ్చట తీర్చాలని నిశ్చయించాడు. నాలుగు గుర్రాలు పూన్చిన రత్న ఖచితమైన రథాన్ని సిద్ధం చేయండని ఆదేశించాడు. రథం పయనించే దారులన్నీ శుభ్రంచేసి సుందరంగా అలంకరించాలి. ఇళ్లన్నిటిని అందంగా తీర్చిదిద్దాలి. తెరలు వేయాలి, పతాకాలు ఎగురవేయాలి. దారి కిరువైపులా స్వాగతం చెప్పడానికి పౌరులు నిలబడాలి, అని రాజు ఆజ్ఞాపించాడు. చెన్నుడు రథసారధి కాగా సిద్ధార్థుడు నగర సందర్శనానికి బయలుదేరాడు.

దిన ఫలాలు
మంగళవారం -2-1-2018

మేషం: ఆర్థిక వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. భావోద్వేగాలు ఇబ్బంది కలిగిస్తాయి. వ్యాపార వ్యవహారాల్లో భాగస్వాముల సాయం అందుతుంది.తొందరపాటు పనికిరాదు.

వృషభం: ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. జీవిత భాగస్వామి సహకారంతో ఓ పనిలో విజయం సాధిస్తారు. కొత్త ప్రాజెక్టుల విషయంలో వాయిదా వేసుకోవడం ఉత్తమం.

మిథునం: పెద్దల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. జీవిత భాగస్వామితో విభేదాలు.

కర్కాటకం: భావోద్వేగాలు ఇబ్బందికరంగా ఉంటాయి. కొత్త ప్రాజెక్టుల విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది.

సింహం: సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఉద్యోగులకు అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి.

కన్య: పెట్టుబడుల వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయి. ప్రియమైన వారితో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రయాణాల్లో ఇబ్బందులకు గురవుతారు. తొందరపాటు నిర్ణయాలు

తుల: సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. స్నేహితులతో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. సహేతుకమైన నిర్ణయాలతో ముందుకు సాగుతారు. కొత్త పరిచయాలు లభిస్తాయి.

వృశ్చికం: ఆర్థిక నిధులు అకస్మాత్తుగా వచ్చిపడతాయి. అతిథుల రాక అధికమవుతుంది. భాగస్వామిక వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారురు.

ధనస్సు: ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబంతో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. జీవిత భాగస్వామితో సంతోషంగా గడుపుతారు.

మకరం: అదనపు సంపాదన కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తారు. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. తగినంత విశ్రాంతి పొందుతారు.మహిళలకు ఓర్పు అవసరం.

కుంభం: బ్యాంకు వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. పని ఒత్తిడి అధికమవుతుంది. కుటుంబ సభ్యుల సహకారం అందుతుంది. మిత్రులకు శుభాకాంక్షలు అందజేస్తారు.

మీనం: వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. ఆర్థిక సమస్యలు నిర్మాణాత్మక ఆలోచన సామర్థ్యాన్ని నాశనం చేస్తాయి. వ్యక్తిగత విషయాల్లో గోప్యత పాటించాలి.

కవిత

కొత్త సంవత్సరానికి పలుకుదాం స్వాగతం

మొన్న నిన్నై, నిన్న నేడై, నేడు రేపయ్యే..
ప్రయాణంలో పరిణామంలో, ప్రస్థానక్రమంలో..
అందాలని, ఆనందాలని, అనుభూతుల్ని, అనుభవాల్ని
చూపుల్ని ఎదురుచూపుల్ని, ఎదలోతుల్లోని తీపి గురుతుల్ని
చక్రభ్రమణ దొంతల్లో కుక్కి..
వేదనల్ని, రోదనల్ని, బాధల్ని, బంధనాల్ని
బ్రతుకు ఖైదులో బందిఖానా చేసి..
ఆరని అగ్నిని, మానని గాయాల్ని, ఆరని
కుంపట్లని రగిలించి
చేదు జ్ఞాపకాలు దొంతర్లలో, దొర్లి దొర్లి, జారి జావకారి
ఓ కనురెప్ప పాటున ఓ అధ్యాయం
ముగిసిపోయింది!
కాలం కాలెండర్లోంచి ఓ పేజీ చిరిగిపోయింది!!
కాలపుష్పంలోంచి ఓ దళం రాలిపోయింది!!
బలం, బలగం సన్నగిల్లి కాలగమనంలో
ఓ అడుగు కలిసిపోయింది.
కనుమరుగైపోయింది!
గమనంలో..మరో అడుగుకి జీవంపోసి
ఊరేగడానికి, ఊరేగించడానికి
మధురోహల్లో ఊరించడానికి, ఊపేయడానికి
కేలండర్లో - మరోపేజీ మళ్లీ రెపరెపలాడుతోంది!
సరదాలు నింపుతూ, సంతోషాలు పంచుతూ
ఉల్లాసాలు..ఉత్సాహాలు చిమ్ముతూ
నిండుగా, దండిగా, మెండుగా
మరో అడుగు ముందుకు పడింది!
మరో ప్రస్థాన విందు మొదలయ్యింది!!
కలిమి, బలిమి,చెలిమి పరిఢవిల్లాలని
మంచి, మానవత్వం, సౌహార్దం, సౌభాతృత్వం
నిశ్చలంగా, నిర్భయంగా నడవాలని
నువ్వునేను 'మనమై' 'మనం' జనమై
ప్రభంజనమై, ప్రచండమై
రేపన్నది వెలగాలని 'మనం' అన్నది కదలాలని
కాలం ఉరుకుతోంది. ఉరకలు వేస్తోంది
ఊపిరులు ఊదే ఉత్సాహానికి
ఉసురుపోసే ప్రోత్సాహానికి
ఊతమివ్వాలని, ఊయలలూపాలని
కాంతీ, శాంతి, మనశ్శాంతి
మన ముంగిళ్ళు మెరియాలని, మనమంతా
మురియాలని నేడుని పలుకరిద్దాం..!
రేపుని స్వాగతిద్దాం!!
కొత్తపుంతలు తొక్కించే, పాలపుంతలు పండించే
కొత్త సంవత్సరాన్ని స్వాగతిద్దాం!
ఉష్షుల్ని, ఉషోదయాల్ని పూయిద్దాం..!!!

-రమాప్రసాద్ ఆదిభట్ల
డైరక్టర్ డి.డి.యు.కౌశల్‌కేంద్రం ఆఫ్ యు.జి.సి

చరిత్రలో జనవరి 2

1920 : అమెరికన్ రచయిత మరియు బోస్టన్ విశ్వవిద్యాలయంలో జీవరసాయన శాస్త్రం ప్రొఫెసర్ ఐజాక్ అసిమోవ్ జననం.

1954 : భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత భారతరత్న , పద్మ భూషణ్ మరియు పద్మ విభూషణ్ పురస్కారాలు ప్రారంభించబడినవి.

1954 : "ఆహుతి ప్రసాద్" గా పేరొందిన ప్రఖ్యాత నటుడు అడుసుమిల్లి జనార్ధన వరప్రసాద్ జననం.

1959 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు కీర్తి ఆజాద్ జననం.

1960 : భారతదేశపు మాజీ క్రికెట్ ఆటగాడు రామన్ లాంబా జననం.

2007: ప్రముఖ తెలుగు సాహితీ విమర్శకుడు వల్లంపాటి వెంకటసుబ్బయ్య మరణించారు.



1957 : ప్రముఖ సినీనటుడు ఎ.వి.యస్ జననం. తెలుగు చలనచిత్ర సీమలో ఎ.వి.ఎస్ గా పిలువబడే ఆమంచి వెంకట సుబ్రమణ్యం గుంటూరు జిల్లా తెనాలిలో 1957, జనవరి 2 న వీర రాఘవయ్య, శివ కామేశ్వరి దంపతులకు జన్మించాడు. వీఎస్ఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తిచేశాడు. కాలేజీ రోజుల్లోనే రంగస్థల ప్రవేశం చేశాడు. ఆ కళాశాల లెక్చరర్ నఫీజుద్దీన్ /ఎం.డి.సౌజన్య రాసిన నాటకాల్లో ఏవీఎస్ నటిస్తుండేవాడు. రసమయి సంస్థను రూపొందించి నవరస ప్రదర్శనలు ఏర్పాటు చేశాడు. ఆ తరువాత మిమిక్రీ కళాకారునిగా, పత్రికా రంగంలో మంచి జర్నలిస్టుగా పేరుతెచ్చుకున్నాడు. లలిత కళా సమాఖ్య పేరిట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖుల సహకారంతో చిత్ర పరిశ్రమ, కళారంగంలోని మహామహులతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి సత్కారాలు, సన్మానాలు నిర్వహిస్తుండేవాడు. శారద కళాపీఠం, నాగకళామందిర్ వంటి విఖ్యాత సంస్థలతో పలు నాటక ప్రదర్శనలు ఇప్పించాడు. ఈ క్రమంలో పరిచయమైన దర్శకుడు బాపు "మిస్టర్ పెళ్ళాం" సినిమాలో మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహించాడు. మొదటి సినిమాతోనే రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు అందుకున్నాడు. ఆంధ్రజ్యోతి లో పాత్రికేయుడుగా కేరీర్ ప్రారంభించిన ఏవీఎస్ మిస్టర్ పెళ్లాం సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. ఏవీఎస్ నటించిన ఆఖరి చిత్రం పవిత్ర. 19 ఏళ్లలో ఏవీఎస్ 500 చిత్రాల్లో నటించాడు. అంకుల్ సినిమాతో ఆయన నిర్మాతగా కూడా మారాడు. సూపర్ హీరోస్ చిత్రం ద్వారా దర్శకుడుగా మారిన ఏవీఎస్ నాలుగు సినిమాలకు దర్శకత్వం వహించాడు. ఇతను కొద్ది కాలం తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మా జనరల్ సెక్రటరీగా మూడు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

తిరుమల చరితామృతం

దేవుడి నగలు తాకట్టు పెట్టారు



వివాదం మీడియాలో చిలికి చిలికి గాలివాన కావడం, ప్రతిరోజూ దీనిపై చర్చలూ, కథనాలూ ప్రసారాలు కావడంతో -డాలర్లే కాదు, అసలు స్వామి వారి నగలు, హుండీలో కానుకలు భద్రమేనా, ఆచరణలో ఉన్న పరిపాలన విధానాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయం క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని జస్టిస్ జగన్నాథరావు (విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి) గారిని విచారణా సంఘంగా నియమించడం జరిగింది...


ఆయన దాదాపు సంవత్సరం పైగా అన్ని విషయాలూ పరిశీలించి, సమగ్ర నివేదిక అందజేశారు. ఇది జరుగుతున్న సమయంలో ఇంకొక సంఘటన సంచలనం సృష్టించింది. తిరుమల తిరుపతి దేవాలయాల యాజమాన్యంలో వున్న తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలోని ప్రధాన అర్చకుడు వెంకటరమణ దీక్షితులు స్వామివారి 12 నగలు -ఒక్కొక్కటి 100 గ్రాములు బరువైనవి -8 లక్షల రూపాయలకు అంగడిలో తాకట్టుపెట్టిన విషయం సాంవత్సర తనిఖీలలో బయటపడింది. ఇది పెద్ద సంచలనానికి దారితీసి, మీడియాలో చాలా తీవ్రమైన చర్చలు జరిగి, ఆ చర్చలలో డాలరు శేషాద్రి విషయం కూడా చర్చకు వచ్చి, అతని మీద, ఇతర పై అధికారులు వాసుదేవన్ (పేష్కారు) ప్రభాకరరెడ్డి, (DY EO) ల మీద చర్య తీసుకోవాలని కొన్ని వర్గాల నుంచి వత్తిడి వచ్చింది. కాని అప్పటికే న్యాయమూర్తి జగన్నాథరావుగారు తమ నివేదిక సమర్పించడం జరిగిపోయింది. ఆలయంలో వర్గ తగాదాల వలన ఆ రిపోర్టు బహిర్గతం కాలేదు... ఈ వర్గ వైషమ్యాలు ఎంతవరకూ వెళ్లాయంటే -అదివరకే వచ్చి వున్న చీఫ్ విజిలెన్స్ అధికారి రిపోర్టు, సిబిసిఐడి రిపోర్టు న్యాయమూర్తి జగన్నాథరావుగారి రిపోర్టులను పక్కన పెట్టి, అప్పటి ముఖ్య విజిలెన్స్ అధికారితో హడావుడిగా రెండరోజుల్లో ఇంకొక రిపోర్టు చేయించి, వీరిని దోషులుగా చూపించి, పదవులనుంచి తాత్కాలికంగా కార్యనిర్వహణాధికారి తొలగించడం, దానికి దేవస్థాన ఉద్యోగ సంఘాలు నిరసనలు, సమ్మెలు జరపటం, రెండు రోజుల్లో పాలకవ మండలి ప్రత్యేక సమావేశాలలో కార్యనిర్వహణాధికారి చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించడం జరిగాయి. ఈ గడబిడ చాలదన్నట్లు -అవే రోజులలో ఇంకొక దురదృష్టకర పరిణామం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కృష్ణదేవరాయుల 500 సంవత్సర వేడుకలు అధికారికంగా జరిపింది. వాటిని తిరుపతిలో దేవస్థానం వారు కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సమయంలో, ఏడుసార్లు శ్రీ కృష్ణ దేవరాయలు తిరుమల ఆలయానికి వచ్చి, పెద్ద ఎత్తున కానుకలుగా శ్రీనివాసునికిచ్చిన నగలను "ఆలయ ప్రదర్శనశాలలో యాత్రికులు చూడడానికి ప్రదరిస్తారా?" అని మీడియావారు అడిగినప్పుడు, ఆలయ అధికారులు అనాలోచితంగా "తప్పకుండా ప్రదర్శిస్తాం" అని వాగ్దానం చేయడం జరిగింది.

కాని తర్వాత ఆరా తీసి చూసుకున్నాక "కృష్ణదేవరాయలు ఇచ్చిన నగలు ఇప్పుడు దేవస్థానం రికార్డుల్లో లేవు" అని ప్రకటించడంతో పెద్ద దుమారం లేచింది. ఈ విషయం పరిశీలించడానికి ప్రభుత్వం పురావస్తు శాఖ అధికారులతో ఒక సంఘాన్ని నియమించి, ఆలయంలోని ఆభరణాలు తనిఖీ చేసి శిలా శాసనాల్లో చెక్కబడిన వివరాలు గల కృష్ణదేవరాయులు ఇచ్చిన ఆభరణాలను, ఆలయంలోను, ట్రెజరీలోను ఉన్న ఆభరణాలను పరిశీలించి నిర్ధారణ చేయవలసిందిగా ఆదేశించారు...

ఒక డిప్యూటీ డైరెక్టరు (విజయకుమార్) ముగ్గురు సహాయ సంచాలకులతో కూడిన ఈ కమిటీ అన్ని నగలు పరిశీలించి, కృష్ణదేవరాయలు ఇచ్చినట్లు చెప్పబడిన ఆభరణాలు ఇప్పుడు ఆలయంలో లేవని నిర్ధారించారు. అక్కడ్నుంచి మీడియాలో ఎన్నో చర్చలు, కథలు ప్రచారం జరిగాయి.

ఆలయంలో ఆభరణాలకు భద్రత లేదనీ, హుండీలోని నిధులకు, ఆభరణాలకు దోపిడి జరుగుతోందని, బంగారు డాలర్లు మాయమవుతున్నాయనీ, స్వామివారి సొమ్ముల్ని అర్చకులు తాకట్టు పెడుతున్నారనీ ఎంతో విలువైన కృష్ణదేవరాయలిచ్చిన ఎన్నో నగలు మాయమయినాయనీ, ఇతర రాజులు, జమీందారులు, భక్తులిచ్చిన నగల విషయం కూడా ఇంతే కావచ్చనీ, ఇప్పుడు భక్తులు హుండీలో వేసే నగలు కూడా దుర్వినియోగం అయ్యే అవకాశాలే ఎక్కువ వుంటాయనీ.... ఇలా దేశమంతటా ప్రచారం జరిగి, తిరుమల తిరుపతి దేవస్థానాల పరిపాలనా వ్యవస్థపై భక్తులకు నమ్మకం సడలిపోయే పరిస్థితి వచ్చింది.

అద్భుత సమయంలో మహోర్జత కార్యక్రమాలు



నీరు-ప్రగతి,వ్యవసాయంపై టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి :

"2017 అద్భుతంగా సాగింది, 2018 మరింత అద్భుతంగా ఉంటుందనడంలో సందేహం లేదు. రోజురోజుకూ రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ఈ అద్భుత సమయంలో అద్భుత కార్యక్రమాలు చేపట్టడం నిజంగా అదృష్టం. ఈ స్ఫూర్తిదాయక కాలంలో రాష్ట్రంలో పనిచేయడం గొప్ప సంతృప్తిని ఇస్తుంది. అందరం ఆనందంగా,ఆరోగ్యంగా,ఒత్తిడి లేకుం డా పనిచేద్దాం, అనుకున్న లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నా యుడు పేర్కొన్నారు. నూతన సంవత్సరం మొదటిరోజైన సోమవారం నీరు-ప్రగతి, వ్యవసాయం పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు'గత ఏడాది మీ సహకారం అమోఘం,ఈ ఏడాది అంతకు రెట్టింపు సహకారం అందిస్తారని ఆశిస్తు న్నాను. పని సంస్కృతి పెంచుకోండి, పనిని ఆస్వాదించండి, పనిలో ఉల్లాసం పొం దండి.గత ఏడాది జాతీయస్థాయిలో 40% అవార్డులు మనకు వచ్చాయి,వచ్చే ఏడాది 60% అవార్డులు మనరాష్ట్రానికే దక్కాలి" అని ముఖ్య మంత్రి ఆకాంక్షించారు.నీరు,కరెంటు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాం, ఊహిం చని ఫలితాలు సాధించాం. తాగేనీరు,తినే తిండి,పీల్చేగాలితో పాటు మన ఆలోచనల్లో కూడా స్వచ్ఛత ఉండాలన్నారు.

నీరు,విద్యుత్,గాలి సహకరిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు:

"నీరు,విద్యుత్,గాలి సహకరిస్తే అద్భుతాలు సృష్టిం చవచ్చు. రాయలసీమలో గత డిసెంబర్ కన్నా 3.7మీటర్లు, గత మార్చితో పోలిస్తే 10మీ టర్లు భూగర్భజలాలు పెరగడం నీరు-చెట్టు, నీరు-ప్రగతి విజయానికి నిదర్శనం. గత ఏడాది 30%, ఈ ఏడాది 12.6% వర్షపాతం తక్కువ నమోదు అయినా పంటల దిగుబడులు తక్కువ గాకుండా చూశాం. సమర్థ నీటినిర్వహణతో రూ.400కోట్లు విలువైన విద్యుత్ వినియోగం తగ్గించాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

నాణ్యమైన పంటదిగుబడులతో ప్రపం చదృష్టి ఆకర్షించాలి:

రబీలో ఈ ఏడాది 111% నాట్లు పడ్డాయంటూ, నాణ్యమైన దిగుబడులు రావాల న్నారు. శ్రీకాకుళం, ప్రకాశం,గుంటూరు జిల్లాల లో రబీ పంటరుణాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 2లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు తక్కువ వాడారని, 1.01లక్షల టన్నుల క్రిమిసంహారక మందులు తక్కువ వినియోగించారని, మైక్రో న్యూట్రియంట్స్ ఉచితంగా అందిం చడం,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. మన రాష్ట్రంలో నాణ్యమైన, పుష్టికరమైన పంట దిగుబడులు సాధించడం ద్వారా ప్రపంచదృష్టిని ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు. రెయిన్ గన్స్ ఎన్ని ఉపయోగించారు? ఎంత ఫలితం సాధించారు? అనేది ఎప్పటికప్పుడు విశ్లేషిం చాలన్నారు. అవసరాన్ని బట్టి రాబోయే ఖరీఫ్ లో కూడా రెయిన్ గన్స్ వినియోగించి పంటలను కాపాడాలని సూచించారు. ఇప్పటివరకు 25వేల సోలార్ పంప్ సెట్స్ ఇచ్చామని, మరో 15వేల సోలార్ పంప్ సెట్స్ అందజేస్తున్నామని తెలి పా రు. సోలార్ పవర్ వినియోగం వల్ల కాలుష్య సమ స్యను అధిగమిస్తామన్నారు.

సీమలో పంటల దిగుబడితోపాటు పాల దిగుబడి పెరగడం సంతోషం:

"అక్వాలో కాలుష్యం నియం త్రించాలి,ప్రజలు ఆంధ్రా ఆక్వాపైనే మొగ్గుచూపేలా చేయాలి. రాయలసీమలో నీరు అందుబాటులోకి రావడం వల్ల వ్యవసాయం పురోగతితోపాటు పాల దిగుబడి పెరిగింది. రోజువారీ పాల విక్రయాలు 50లక్షల లీటర్ల నుంచి 55లక్షల లీటర్లకు పెరిగాయి. ఏరువాక,జలసిరికి హారతి,వనం-మనం కార్య క్రమాల స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు."సాంకేతికతతో మనమే ముందుండాలి.మన ఫైబర్ గ్రిడ్ ప్రారంభానికి వచ్చిన రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ట్వీట్ల ద్వారా రాష్ట్ర పురోగతిని ప్రశంసించడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. ప్రపంచానికే మన టెక్నాలజీ నమూనాగా మారాలి.ఉష్ణోగ్రతలు, గాలినాణ్యత, రోడ్డు ప్రమాదాలు అన్నింటినీ రియల్ టైమ్ లో పర్యవేక్షించాలి.విపత్తు నిర్వహణ సంస్థ మరింత క్రియాశీలం కావాలి" అని సూచించారు.

మనం సంతోషంగా ఉండాలి,సమాజాన్ని సంతోషంగా ఉంచాలి:

"నరేగా నిధులను గరిష్టంగా వినియోగించుకోవాలి, గ్రామాలలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పెంచుకోవాలి. రేపటినుంచి జరిగే 'జన్మభూమి-మావూరు' విజయవంతం చేయాలి. గ్రామస్థులు,వార్డు ప్రజలను భాగస్వాములను చేయాలి, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించాలి. మనం సంతోషంగా ఉండాలి,సమాజాన్ని సంతోషంగా ఉంచాలి.కలిసి పనిచేద్దాం, లక్ష్యాలను చేరుకుందాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సరం సందర్భంగా అధికార యంత్రాంగానికి మార్గదర్శకం చేశారు.

ఈ టెలికాన్ఫరెన్స్‌లో వ్యవసాయం,అనుబంధ రంగాలు,విద్యుత్, జలవనరులు, గ్రామీణాభివృద్ధి,రియల్ టైం గవర్నెన్స్, అటవీశాఖల అధికారులు హరి జవహర్ లాల్, చిరంజీవి చౌదరి,రాంశంకర్ నాయక్, మురళి, అజయ్ జైన్, వెంకటేశ్వర రావు, రామాంజనేయులు, అహ్మద్ బాబు,ఇస్రో రాజశేఖర్, మల్లిఖార్జున రావు, ఇతర అధికారులు,జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఆలయాల్లో కానరాని న్యూ ఇయర్ సందడి

హైకోర్టు ఉత్తర్వులతో చెక్
నేడు పెద్ద ఎత్తున శ్రీవారిని దర్శించుకోనున్న భక్తులు

ద్వారకాతిరుమల: రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం దేవాదాయశాఖ నిర్ణయాన్ని సమర్థిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రముఖ ఆలయాల్లో నూతన సంవత్సర శోభ కానరావడం లేదు. అయితే ఈ విషయంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు ఉండటంతో కొత్త ఏడాది తొలిరోజు తమ ఇష్ట దైవాలను దర్శించేందుకు భారీగా భక్తులు తరలివస్తే పరిస్థితి ఏమిటన్నది సందిగ్ధంగా మారింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రముఖ ఆలయాల్లో కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని విశేష సంఖ్యలో భక్తులు రావడం, అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయడం సాధారణం.ఆలయాన్ని సుందరీకరించడంతో పాటు, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, షామియాన పందిళ్లు వంటివి ఏర్పాటు చేసేవారు. అయితే ఈ సారి ఆ ఏర్పాట్లేమీ ఏ ఆలయంలోను కానరావడం లేదు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో న్యూ ఇయర్ సందర్భంగా ఏటా అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసేవారు. పచ్చని తోరణాలు, అరటి బోదెలు, పుష్పమాలికలతో ఆలయం శోభాయమానంగా కనిపించేది. భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు వంటివి ఏర్పాటు చేసేవారు. అయితే అటువంటివేమీ ఏర్పాటు చేయొద్దని, అనవసర ఖర్చులు చేయొద్దంటూ దేవాదాయశాఖ తాజాగా నిర్ణయం తీసుకోవడంతో శ్రీవారి ఆలయంలో న్యూ ఇయర్ సందడి కనుమరుగైంది. ప్రతి ఏడాది ముక్కోటికి చేసే ప్రత్యేక ఏర్పాట్లను ఆ తరువాత వచ్చే న్యూ ఇయర్ తొలిరోజు వరకు దేవస్థానం కొనసాగించేది. ఈ సారి ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి ముక్కోటికి చేసిన ఏర్పాట్లను సైతం తొలగించారు. ఇదిలా ఉంటే జనవరి 1న శ్రీవారిని దర్శించాలన్న ఉద్దేశ్యంతో ఆదివారం సాయంత్రానికే క్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు.

గత జన్మభూమిల్లోని సమస్యలు పరిష్కరించారా..?

ఏపీ సీఎం చంద్రబాబుకు రఘువీరారెడ్డి ప్రశ్న



టిడిపి ప్రభుత్వం వచ్చాక గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఒక్క శాతం కూడ పరిష్కరించకుండా... ఇప్పుడు చేపడుతున్న " జన్మభూమి-మా ఊరు" కార్యక్రమం పండుగా ఎలా అవుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ప్రశ్నించారు.

ఈ మేరకు ఆయన ఏపీసీసీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు " జన్మభూమి-మా ఊరు" కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుపై రఘువీరారెడ్డి స్పందిస్తూ ఈ కార్యక్రమం లోనైన ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఇటీవల తను అనంతపురం జిల్లాలో మడకశిర కల్యాణదుర్గం, పెనుగొండ నియోజకవర్గంలో వందలాది గ్రామలను గ్రామ స్థాయిలో పర్యటించినప్పుడు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తుతున్నట్లు గుర్తు చేశారు.మడకశిర నియోజకవర్గం లో 61వేల మంది, కల్యాణదుర్గంలో నియోజకవర్గంలో 49వేల మంది, పెనుగొండలో 45 వేల మంది ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఇచ్చారు అన్నారు. ఈ అర్జీలను స్థానిక రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్‌కు తనే స్వయంగా అందజేసిన విషయాని గుర్తు చేశారు. దాదాపు ప్రతి గ్రామంలో ప్రతిగ్రామం లో పింఛన్లు నిలుపుదల మరుగుదొడ్ల బిల్లులు చెల్లించ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అన్నారు..

2009 నుంచి తనకు వృద్ధాప్య పింఛను అందడం లేదని ఒక్కరు అంటే...మరుగుదొడ్ల బిల్లులు చెల్లించ లేదని కొందరు. మరుగుదొడ్ల బిల్లుల మంజూరుకు జన్మభూమి కమిటీ సభ్యులు నగదు అడుగు తున్నారని పలువురు తెలిపారు అన్నారు రేషన్‌కార్డులు, గృహాలు వంటి సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చిన విషయాలను ఆయన వివరించారు. ఇళ్ళు కావాలని అనుకునే వారు రేషన్ కార్డులు కావాలని అనుకునేవారు, ఉపాధి హామి పనులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పంట నష్టం , పెండింగ్ ఇన్‌పుట్ సబ్సిడి చెల్లించాలని, అదే విధంగా ఇందిరమ్మ గృహాల కోసం, స్నానపు గదులు కోసం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రైతు రుణమాఫీ చేయాలని ప్రజలు వేలాదిగా కోరుతున్నారని అన్నారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం ఇదే కొనసాగుతుందని సీఎం చంద్రబాబు గమనించాలన్నారు. టీడీపీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, టీడీపీ కానివారికి సంక్షేమ పథకాలు అందడడంలేదని, పేదలకు అమలు చేస్తున్న పథకాల అమల్లో వివక్ష తగదన్నారు. దీనికి స్థానిక టిడిపి జన్మభూమి కమిటీలే ప్రధాన కారణం అని, టిడిపి జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజలను దొపిడి చేస్తున్నారని జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించిన ఘనత కాంగ్రెస్

పార్టీకే చెందుతుందన్నారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించాలని హితువు పలికారు.లేని పక్షంలో ప్రజల తరుపున కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.

రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ:

తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో రద్దీ నెలకొంది. నూతన సంవత్సరం తొలిరోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో స్నానాలాచరించి కోడె మొక్కులు చెల్లించుకుంటున్నారు. అనంతరం క్యూలైన్లలో వేచిచూసి స్వామివారిని దర్శించుకుంటున్నారు. దర్శనానికి సుమారు 3గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



బ్లూ వేల్ గేమా? ప్రేమ వ్యవహారమా..?

వరుణ్ ఆత్మహత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

రాజేంద్రనగర్:

రాజేంద్రనగర్ ఠాణా పరిధిలోని బండ్లగూడ సన్‌సిటీలో ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ బిట్స్‌పిలాని ఇంజినీరింగ్ విద్యార్థి వరుణ్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వరుణ్ వీడియోగేమ్‌లు అధికంగా ఆడేవాడని సన్నిహితులు చెప్పడంతో బ్లూ వేల్ గేమ్ అది ఆత్మహత్యకు పాల్పడ్డాడా అని అనుమానిస్తున్నారు. మూడురోజులుగా వరుణ్ ఓ గదిలో ల్యాప్‌టాప్‌కు అతుక్కుపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి పలుమార్లు మందలించి భోజనం పెట్టినట్లు వివరించారు. ఈ విషయం తెలిసిన తండ్రి నెట్ కనెక్షన్ తొలగించారు.అయినా తన మొబైల్ డాటా హాట్‌స్పాట్ ద్వారా ల్యాప్‌టాప్‌కు అనుసంధానించి మళ్లీ వినియోగించినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. ఈ క్రమంలో వరుణ్ ప్లాస్టిక్ కవర్‌ను మెడకు చుట్టుకొని ఊపిరాడకుండా చేసుకొని మృతి చెందాడని అక్కడ దొరికిన ఆధారాలను బట్టి పోలీసులు పేర్కొంటున్నారు. వరుణ్ బ్లూ వేల్ గేమ్‌కు అలవాటు పడే ఇలా ఆత్మహత్య చేసుకున్నాడా? అనేది అంతుచిక్కడంలేదు. వరుణ్ ల్యాప్‌టాప్‌ను, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ల్యాప్‌టాప్‌ను పరిశీలించడానికి పోలీసులు ప్రయత్నించగా సాధ్యంకాలేదు. ల్యాప్‌టాప్‌ను పరిశీలిస్తే ఏదైనా ఆధారం లభిస్తుందేమోనని భావిస్తున్నారు. ఇంజినీరింగ్ చదువుతున్న యువకుడు ఇలాంటి వాటికి బానిసగా మారి ప్రాణాలు పోగొట్టుకోవడం నమ్మశక్యంగా లేదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మహత్యకు కారణం ఆటేనా? లేక ఏదైనా ప్రేమ వ్యవహారం ఉందా? అనే కోణంలోను పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరుణ్ సెల్‌ఫోన్ ఆధారంగా అతను ఎవరితో ఎక్కువగా మాట్లాడేవాడు, అతని స్నేహితులెవరనే విషయాన్ని పరిశీలిస్తున్నామని ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.

కొత్త ఏడాది పెనువిషాదం

● ఐదుగురి మృతి ● చలిమంట కాచుకుంటున్న వారిపై దూసుకెళ్లిన కారు

కడప : కొండంత సంతోషంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన కొద్దిసేపటికే పెనువిషాదం చోటుచేసుకుందా గ్రామంలో! కేక్ కటింగ్ అనంతరం రోడ్డు పక్కనే చలిమంట వేసుకున్నవారిపైకి మృత్యుశకటం దూసుకొచ్చింది. చిన్నాపెద్ద అంతాకలిపి ఐదుగురు దుర్మరణం చెందారు. వైఎస్సార్‌జిల్లా పెండ్లిమర్రి మండలం ఇందిరానగర్‌లో సోమవారం తెల్లవారుజామున జరిగిందీ సంఘటన. ఈ గ్రామం కడప-పులివెందుల ప్రధాన రహదారిపై ఉంది.ఒకే కుటుంబానికి చెందిన నలుగురు : స్థానిక ఇందిరానగర్‌లో నివసిస్తోన్న యువకులు, బాలులు.. ఆదివారం అర్ధరాత్రి తర్వాత కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకొన్నారు. కడప-పులివెందుల ప్రధాన రహదారి పక్కనే చలిమంటవేసుకుని ముచ్చట్లలో మునిగిపోయారు. అంతలోనే ఓ కారు అదుపుతప్పి.. వారివైపునకు దూసుకొచ్చింది. ఈ ఘటనలో భాస్కర్ (28), గిరి (14), కార్తిక్ (12), లక్ష్మీ నరసింహ (10)లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. కారును నడిపిన బ్రహ్మానందరెడ్డి (24) కూడా మృత్యువాత పడ్డారు.మద్యం సేవించి కారు నడపడం వల్లే?: మోతాదుకు మించి మద్యం సేవించి కారు నడపడం వల్లే కొత్త ఏడాది విషాదానికి కారణమని తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. మృతదేహాలను కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మృతుల బంధువుల ఆర్తనాదాలతో ఆస్పత్రిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సిఉంది.



293 మంది పోలీసులకు సేవాపతకాలు!

హైదరాబాద్

అంకిత భావం, ధైర్య సాహసాలతో విధులు నిర్వహించిన 293 మంది పోలీసులకు నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సేవా పతకాలను ప్రకటించింది. తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ మొదటి బెటాలియన్ కమాండెంట్ వై. శ్రీనివాస్ రావు, ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ డీఎస్పీ కిరణ్ రాయ్, హైదరాబాద్ కమిషనరేట్ అఫ్జల్‌గంజ్ అదనపు ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్, సైబరాబాద్ కమిషనరేట్ శంషాబాద్ సీసీఎస్ ఎస్సై కె. బాలరాజులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీస్ పతకాలు దక్కాయి. ఈ మేరకు హోంశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం పొందిన వారికి ప్రభుత్వం రూ. 5 లక్షల రివార్డు అందజేస్తుంది. ఇక శౌర్య పతకం 17 మందికి, మహోన్నత సేవా పతకం ముగ్గురికి, ఉత్తమ సేవాపతకం 44 మందికి, కఠిన సేవాపతకం 21 మందికి, సేవాపతకం 208 మందికి ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం వీరికి త్వరలోనే పతకాలను ఇవ్వనుంది.

సంక్రాంతిలోగా ఉద్యోగులకు డీఏ: యనమల

కాకినాడ: సంక్రాంతి పండుగలోగా ప్రభుత్వ ఉద్యోగులకు ఒక విడత డీఏ మంజూరు చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఏపీ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. కాకినాడలో ఆర్థికశాఖ కార్యాలయ భవన సముదాయానికి ఉప ముఖ్యమంత్రి చినరాజప్పతో కలిసి యనమల శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఉద్యోగుల వేతనాలు, పింఛన్లు క్రమం తప్పకుండా ఇస్తున్నామని ఆర్థికమంత్రి తెలిపారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ :

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు, ప్రభుత్వ విప్ కూన రవికుమార్, జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డిలు ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఇంటి సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. 2018 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా రూపురేఖలు మారిపోనున్నాయని, జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందనుందని తెలిపారు. 2017 సంవత్సరంలో ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధి పథంలో పయనించిందని, ఇదే స్ఫూర్తితో 2018 సంవత్సరంలో కూడా జిల్లా ప్రజలకు మరింత శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

నిలిచిపోయిన విమానాలు!

న్యూఢిల్లీ:

దేశ రాజధాని న్యూఢిల్లీని మంచుపొగ కమ్మేసింది. దట్టంగా మంచుపొగ అలుముకోవడం, వెలుతురు మందగించడంతో సోమవారం ఉదయం విమాన సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వైమానిక సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఐదు దేశీ విమానాలు, ఏడు అంతర్జాతీయ విమానాలకు అంతరాయం ఏర్పడింది. ఒక విమాన సర్వీస్‌ను రద్దుచేశారు.

నీటి కోసం చితక్కొట్టుకున్న మహిళలు



ఆగ్రా(యూపీ): నీటి పంపు విషయంలో తలెత్తిన వివాదం ఇద్దరు మహిళలు బహిరంగంగానే కొట్టుకునే స్థాయికి చేరుకుంది. యూపీలోని కాళింది విహార్‌కు చెందిన రమాశర్మ, అమె ఇంటి పొరుగున ఉంటున్న మీరా కుమారికి మధ్య నీటి పంపు విషయమై గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. అయితే ఆదివారం ఈ గొడవలు తారా స్థాయికి చేరుకున్నాయి.సంపు విషయంలో మరోసారి గొడవ జరగడంతో ఆగ్రహించిన రమాశర్మ, మీరా కుమారిని జుట్టుపట్టుకొని లాక్కుని ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చింది. అనంతరం ఇష్టానుసారంగా కొట్టడం ప్రారంభించింది.

కిందపడేసి మరీ, ఆమె మీద కూర్చొని పిడిగుద్దులు గుద్దింది. మీరా కుమారి కూడా రమాశర్మను జుట్టుపట్టుకొని ప్రతిఘటించడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో కేకలు వేసింది. మీరా అరుపులు విన్న స్థానికులంతా అక్కడకు చేరుకుని ఆమెను కాపాడారు. కాగా ఈ తతంగాన్నాంతా అక్కడే ఉన్న ఓ వ్యక్తి వీడియో తీయడంతో, ఇప్పుడది వైరల్‌గా మారింది. కాగా బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో బుక్కయిన యాంకర్ ప్రదీప్



హైదరాబాద్:

హైదరాబాద్‌లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు. కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్న యువకులు మోతాదుకు మించి మద్యం సేవించడంతో పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రముఖ యాంకర్ అయినటువంటి ప్రదీప్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 45 వద్ద యాంకర్ ప్రదీప్ కారును పోలీసులు ఆపి బ్రీత్ అనలైజ్ చేయగా... 178 పాయింట్లు నమోదయ్యాయి. దీంతో మోతాదుకు మించి అతను మద్యం సేవించి కారు నడిపినట్లు తెలుస్తోంది. సాధారణంగా 35 పాయింట్లు దాటితేనే వాహనం నడిపిన వ్యక్తికి శిక్షతో పాటు వాహనం సీజ్ వంటి చర్యలుంటాయి. మరి ప్రదీప్ విషయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది. న్యూ ఇయర్ జోష్‌లో మునిగితేలిన యువకులకు భాగ్యనగర పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. సుమారు 1000కి పైగా వాహనాలను పోలీసులు సీజ్ చేసినట్లు తెలుస్తోంది. డ్రంకెన్ డ్రైవ్ చేపట్టిన భాగ్యనగర పోలీసులు భారీగా కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారందరికీ మరో రెండురోజుల్లో పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వనున్నారు.

శ్రీవారి భక్తులకు శుభవార్త



తిరుమల:

ఏకాదశి, ద్వాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనానికి మూడు రోజులుగా భక్తులు ఇబ్బంది పడ్డారు. అయితే, వచ్చే ఏడాది నుంచి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులకు ఈ ఇబ్బందులుండవు. అప్పటికే సర్వదర్శనంలో టైమ్‌స్లాట్ అమల్లోకి వచ్చేస్తుంది. 2018 డిసెంబరు 18న ఏకాదశి, 19న ద్వాదశి పర్వదినాలు రానున్నాయి. రోజుకు సరాసరి 85 వేలు చొప్పున టైమ్‌తో కూడిన స్లాట్ టోకెన్లను ముందురోజుల్లోనే భక్తులకు జారీ చేసేస్తారు. తమ టోకెన్లపై సూచించిన సమయానికి క్యూ కాంప్లెక్సుల వద్దకు భక్తులు చేరుకుంటే సుమారు మూడు గంటల వ్యవధిలోనే స్వామిని దర్శించుకోవచ్చు. తమకు సూచించిన సమయం వరకు భక్తులు అనుకూలమైన స్థలాల్లో వేచి ఉండొచ్చు. ఇతర సందర్శక ప్రాంతాలను చూడవచ్చు. ఇప్పటి వరకు జరిగినట్లుగా.. ఏకాదశికి ముందురోజు నుంచే క్యూలైన్లో నిరీక్షించే పరిస్థితి ఉండదు. అయితే, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజులకు సంబంధించిన టైమ్‌స్లాట్ టోకెన్లను ముందుగా జారీచేసే సమయంలో టీటీడీ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న కౌంటర్ల వద్ద తప్పిదాలకు ఆస్కారం లేకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి. అప్పుడే అవకతవకలకు తావులేకుండా క్యూలో వచ్చిన భక్తులకే టోకెన్లు లభించే అవకాశం ఉంటుంది.

12న యువజన దినోత్సవం


విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 12న యువజన దినోత్సవం నిర్వహించాలని విశాఖ వివేకానంద యువ మహా మండలి తీర్మానించింది. 12వ తేదీ సాయంత్రం 4గంటలకు యువచైతన్య ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు మునిస్వామి, కార్యదర్శి దేముడుబాబు, సంయుక్త కార్యదర్శి అప్పల రాజు, సోమరాజు, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, లక్ష్మినారాయణ తెలిపారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా సంస్థ కార్యాలయం ప్రాంగణంలో ముగ్గులు పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో 200మంది మహిళలు పాల్గొని చక్కని ముగ్గులు వేసారని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్.అగర్వాల్, జానకిరావు, ఉమాదేవి, అప్పలకొండ, సత్తిబాబు, డి.రాజు,ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘం 2018 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన స్వాతీ ప్రమోటర్స్ ఎండి రమేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అడివివరం గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డా . కెవిబి రావు , విశాఖపట్నం కార్యనిర్వహన కార్యదర్శి శ్రీ ఎన్. వెంకట రెడ్డి , స్వాతి ప్రమోటర్స్ డైరెక్టర్ శ్రీ జి. రామా రావు తదితరులు

ఏకపాత్రాభినయ పోటీలు ప్రారంభం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్ర పౌరాణిక పద్య కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళాభారతి ఆడిటోరియంలో ఆహ్వాన పౌరాణిక పద్య నాటక ఏకపాత్రాభినయ పోటీలు సోమవారం ఉదయం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. 14 గంటలపాటు నిర్విరామంగా జరిగే ఈ పోటీలకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి ప్రదర్శనా కళాకారులు తమ అనుబంధ, సహాయ, సాంకేతిక నిపుణులతో హాజరయ్యారు. సంస్థ అధ్యక్షులు బదే శ్రీరాములు నాయుడు, కార్యదర్శి నంది అవార్డు గ్రహీత వంకాయల మారుతీ ప్రసాద్, కోశాధికారి మెట్ట దామోదర రావు, న్యాయ నిర్ణేతలు గంట్రెడ్డి బలరామ స్వామి, గంటా అప్పల నాయుడు, కిలారి లక్ష్మి లాంఛనంగా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి వంకాయల మారుతీ ప్రసాద్ వెల్లడించారు. నుంచి కళాకారులు ఈ పోటీల్లో పాల్గొంటా రని ఆయన పేర్కొన్నారు. ద్వారకానగర్ శ్రీ మాతా రికార్డింగ్ స్టూడియోలో ఇందుకు సంబంధించిన లోగో, ప్రచార సామాగ్రి ఆవిష్కరణ జరిగింది. మంగళవారం జీవీఎంసీ రెండవ జోన్ కమిషనర్ నల్లనయ్య, శ్రీ మాతా రికార్డింగ్ స్టూడియో అధినేత పల్లి నాగభూషణ రావు, కన్స్యూమర్ కోర్టు మెజిస్ట్రేట్ గంటా అప్పల నాయుడు, ఉపాధ్యక్షులు ఉప్పాడ అప్పారావు, ముఖ్యసల హాదా రు కురిటి సత్యం నాయుడు తదిత రులు చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బదే శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ ఆ రోజు ఉదయం ఎనిమిది గంటల నుం చి రాత్రి 10 గంటల వరకూ నిర్విరామంగా 14 గంటలపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న వివిధ జిల్లాలకు చెందిన ప్రఖ్యాత పౌరాణిక పద్య నాటక కళా బృందాలతో మూడు పౌరాణిక పద్యనాటక సన్నివేశాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. మెట్ట దామోదర రావు బృందం రాజాం వారిచే శ్రీ భక్తాంబరీశ పౌరాణిక పద్య నాటక సన్నివేశ ఘట్టాల ప్రదర్శన భూపాలపురం రమణ (విజయనగరం) కేదారి ఈ శ్వరరావు (అనంతపురం) రామాంజనేయ యుద్ధ సన్నివేశం, జీఎస్‌నాయుడు (చీడికాడ మండలం), తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలుకు చెందిన రాంబాబు (అర్జు నుడు) సోమునాయుడు(కృష్ణుడు) చే గయోపాఖ్యానం ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించి అతిథులు చేతులమీదుగా బహుమతి ప్రదానం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

గోపాలపట్నంలో న్యూ ఇయర్ వేడుకలు



గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబుకు స్థానిక ప్రజలు జీవీఎంసీ అధికారులు, కార్మికులు, పారిశ్రామిక వేత్తలు, తెలుగుదేశం కార్యకర్తలు భారీగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగానే ఎమ్మెల్యే అందరికీ హేపీన్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు అర్ధరాత్రి నుంచి న్యూ ఇయర్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. 2017కు వీడ్కోలు చెబుతూ 2018కి స్వాగతం పలుకుతూ హేపీ న్యూ ఇయర్ వేడుకల గోపాలపట్నం పరిశర ప్రాంతాల్లో అన్నివర్గాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

బెహరాకు శుభాకాంక్షలు



విశాఖ నగర కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి. కాంగ్రెస్ పార్టీ కార్య కంలు, అభిమానులు బొకేలు, పండ్లు అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

గాజువాకలో నూతన సంవత్సర వేడుకలు



గాజువాక: న్యూస్‌లీడర్ నూతన ఆంగ్ల సంవత్సర 2018 వేడుకలు గాజువాకలో ఘనంగా నిర్వహించారు. ప్రదానంగా చింతపూడి యువసేన గాజువాక ఆద్వర్యంలో స్థానిక మొట్టమొదటి శాసన సభ్యులు, ఫార్మర్ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు గాజువాక ప్రజలు బారులు తీరారు. చింతలపూడి వెంకట్రామయ్య నివాసం వద్ద సోమవారం ఉదయం నుండి పండుగ వాతావరణం



అలుముకుంది. గాజువాక జర్నలి స్టుల కు 2018 సంవత్సరం చివరి నాటికి నిలవడానికి నీడను ఏర్పాటు చేయనున్న ట్లు ఆయన తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వాలకు జర్నలిస్టులే వారదులని, వారి కష్టాలను తీర్చాల్సిన బాధ్యతలు ప్రతీ ఒక్కరిపై ఉంటుందని ఆయన తెలిపారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు గాజువాక లో ఉన్న 15 వార్డులనుండి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజలకు ధన్యా వాదాలు తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో పోలీస్‌నాయుడు,త్రినాధ్, దొడ్డపురెడ్డి మంగరాజు, వేలాదిగా విచ్చసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో

ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం కొత్త గాజువాక శాఖ ఆద్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజువాక వర్తకసంఘం అధ్యక్షులు తిప్పల దిన అప్పారావు ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసారు.



ఎస్‌వీడీ కొత్త రోడ్డులో ....

కాల గమనంలో మరో ఏడాది కలిసిపోయింది.. నేటితో కొత్త సంవత్సరానికి అంకురార్పణ జరిగింది. కొత్త ఆశలను మోసు కువచ్చే నూతన సంవత్సరాన్ని అందంగా తీర్చిది ద్దుకోవడం మన చేతుల్లోనే ఉంది. అనిఏస్ .డి .వి కేబుల్ అధినేత ఇసుకపల్లి రామకృష్ణరాజు అన్నారు . ఈ మేరకు అయన మురళీనగర్ ఎస్ డీ వీ కార్యాలయం జరిగిన వేడుకలు లో భాగముగా అయన పాల్గొని మాట్లాడారు .

నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు



శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ : స్థానిక 46వ వార్డు శ్రీహరిపురం గుల్లలపాలెంలో గల కమ్యూనిటీ హాల్లో పెదరెడ్ల నానాజీ అధ్వర్యం పోలీస్ ప్రజాసదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మల్కాపురం లా అండ్ ఆర్డర్ సీఐ కేశవరావు పాల్గొని కేక్ కట్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు ముందుగా ఇంటి చుట్టుపక్కల వారికి చెప్పాలని అలాగే ఎవరైనా అనుమానంగా కనపడితే పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు. అలాగే తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైం ఎస్ఐ దాలిబాబు మాట్లాడతు బయటకు వెళ్లేటప్పుడు బంగారం, డబ్బు, సామాన్లు జాగ్రత్తగా వుంచుకోవాలని బ్యాంకులకు వెళ్లేటప్పుడు చాల జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్‌పార్టీ వెస్టు కన్వీనర్ నానాజీ, గుల్లలపాలెం గ్రామ అధ్యక్షుడు రఘు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బత్తుల శ్రీను, వర్మ, వై.రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



మల్కాపురం, న్యూస్‌లీడర్ మల్కాపురం జీవీఎంసి 48 వార్డు పరిధి లో ఇంద్రర కాలనీలో క్రీడా మైదానాన్ని అదివారం ప్రభుత్వ విఫ్ పి గణబాబు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శీరం సైద రాజు .పొట్టి మూర్తి కొత్తపలి ప్రభా వతి. ధర్మ వెంకటరావు పాల్గొన్నారు .

లీడర్ ఎంప్లాయిమెంట్ న్యూస్

విజయనగరం డీఎంహెచ్‌ఓ కార్యాలయం పరిధిలో ఖాళీలు

విజయనగరం వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యాలయం మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు......

మొత్తం పోస్టుల సంఖ్య: 06

1) ఆర్‌బీఎస్‌కే డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్: 01 పోస్టు
2) మెడికల్ ఆఫీసర్: 01
3) ఆప్టోమెట్రిస్ట్: 01
4) క్లినికల్ సైకాలజిస్ట్: 01
5) డెంటల్ హైజీనిస్ట్/ టెక్నీషియన్: 01
6) ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ థెరపిస్ట్: 01

అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ బీడీఎస్/ బీఎస్సీ నర్సింగ్ తదితర అర్హతలుండాలి.

ఎంపిక: నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ప్రకటనలో సూచించిన నమూనాలో దరఖాస్తుకు ఇతర ధ్రువపత్రాలు జతచేసి పోస్టులో పంపాలి. చివరి తేది: 05.01.2018

చిరునామా: RBSKUnit, DMHO, Vizianagaram.

విజయనగరం జిల్లా క్షయ నియంత్రణ సొసైటీలో ఖాళీలు

విజయనగరం జిల్లా క్షయ నియంత్రణ సొసైటీ కాంట్రాక్టు ప్రాతిపదికన సూపర్‌వైజర్ తదితర పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు......

మొత్తం పోస్టుల సంఖ్య: 05

1) పీపీఎం కోఆర్డినేటర్: 01 పోస్టు
2) ఎస్‌టీఎస్ (సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్): 02
3) ఎస్‌టీఎల్ఎస్ (సీనియర్ ట్యూబర్‌కులోసిస్ ల్యాబొరేటరీ సూపర్‌వైజర్): 02

అర్హత: ఇంటర్/ డిగ్రీ/ పీజీ/ ఎంఎల్‌టీ/ కంప్యూటర్ సామర్థ్యాలు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

ఎంపిక: నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ప్రకటనలో సూచించిన నమూనాలో దరఖాస్తుకు ఇతర ధ్రువపత్రాలు జతచేసి పోస్టులో పంపాలి.

చివరి తేది: 08.01.2018

చిరునామా: District TB Control Office, Maharaja Hospital Compound, Vizianagaram.

టీఎస్ ట్రాన్స్‌కోలో 330 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు

తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (టీఎస్ ట్రాన్స్‌కో) అసిస్టెంట్ ఇంజినీర్‌పోస్టుల భర్తీకిదరఖాస్తులు కోరుతోంది.

వివరాలు......

అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్, సివిల్ అండ్ టెలికాం)

మొత్తం పోస్టుల సంఖ్య: 330

అర్హత: బ్యాచిలర్ డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ లేదా తత్సమానం.

వయోపరిమితి: 44 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయిదేళ్లుబీ దివ్యాంగులకు పదేళ్లు గరిష వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.

ఎంపిక విధానం: రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. 100 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. వీటిలో 80 ప్రశ్నలు సంబంధిత కోర్ టెక్నికల్ సబ్జెక్టుపై ఉంటాయి. మిగిలిన 20 ప్రశ్నలు జనరల్ అవేర్‌నెస్, న్యూమరికల్ ఎబిలిటీ నుంచి అడుగుతారు. పరీక్ష వ్యవధి 2 గంటలు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 30.01.2018

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: 16.02.2018

దరఖాస్తు ఫీజు: రూ.100

హాల్ టికెట్లు: 2018 మార్చి 3 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పరీక్ష తేది: 2018 మార్చి 11

టీఎస్ ట్రాన్స్‌కోలో 174 సబ్ ఇంజినీర్ పోస్టులు

తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (టీఎస్ ట్రాన్స్‌కో) 174 సబ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది. వీటికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

అర్హత: ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో డిప్లొమా లేదా గ్రాడ్యుయేషన్

వయోపరిమితి: జులై 1, 2017 నాటికి కనిష్ఠం 18 గరిష్ఠం 44 ఏళ్లు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయిదేళ్లుబీ దివ్యాంగులకు పదేళ్లు గరిష వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.

ఎంపిక విధానం: రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. 80 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 80 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. వీటిలో 65 ప్రశ్నలు మూడేళ్ల డిప్లొమా కోర్సులోని ఎలక్ట్రికల్ సబ్జెక్టుపై ఉంటాయి. మిగిలిన 15 ప్రశ్నలు జనరల్ అవేర్‌నెస్, న్యూమరికల్ ఎబిలిటీ నుంచి అడుగుతారు. పరీక్ష వ్యవధి 2 గంటలు.

ముఖ్యమైన తేదీలు:

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: జనవరి 20 నుంచి

దరఖాస్తు ఫీజు: రూ. వంద

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 5

హాల్ టికెట్లు: ఫిబ్రవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పరీక్ష తేదీ: ఫిబ్రవరి 25, 2018 మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు.

దళితసేన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర పాశ్వన్ జన్మదిన వేడులకు



గాజువాక, న్యూస్‌లీడర్ : రాష్ట్ర అధ్యక్షుడు దళితరత్న పాలేటి పెంటారావు ఆధ్వర్యంలో దళితసేన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రపాశ్వన్ జన్మదిన వేడులకు జరిగాయి ఈ సందర్భంగా చింతాడ సూర్యం పలు చోట్ల వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో ఇప్పాక శ్రీను, శాంతేన, జాన్ విక్టర్, నెక్కల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించేందుకే ధ్యానం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రపంచ వ్యాప్తంగా గల ఆధ్యాత్మిక అభిలాషులకు ఈ నూతన సంవత్సరంలో హార్ట్ ఫుల్ నెస్ ఆచార్యులు, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ పటేల్ నిర్వహణలో ధ్యానంలో 3 ఆన్‌లైన్ మాస్టర్ క్లాసులు 1,2,3 తేదీలలో (సోమవారం నుంచి బుధవారం) వరకు అందుబాటులో ఉంటాయని మర్రిపలెం శ్రీరామచంద్ర మిషన్ ఆశ్రమ కో ఆర్డినేటర్ బుద్దాల మల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ క్లాసులలో పాల్గొనడం వల్ల శారీరక బాగు కోసం, ప్రశాంతంగా ఉండడం, ప్రాణహుతి అనుభవం, ఆలో చనలు సరళీకరించడం, మనసును నిర్మలీకరణ చేసు కోవడం, భావోద్వేగాల ఒత్తిడి వదిలించుకుని నూతనోత్సా వాన్ని పొందడం, అంతర్గత బలాన్ని తెలుపుకోవడం, అంతర్గత ఆనందాన్ని పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత ధ్యాన తరగతులలో పాల్గొనుటకు http://en-in.heartfulness. org/mastercla ss/ అనే వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొన్న వారందరికి యూట్యూబ్ లింక్ పంపబడుతందని తెలి పారు. ఇంట ర్నెట్ సదు పాయం లేని వారు శ్రీ రామచంద్ర మిషన్ బ్రాంచిలో ఉదయం 9గంటల నుం డి సాయంత్రం 4:30 గంటల వరకు ధ్యాన శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ల ప్రగడ సత్య నారాయణ, పి. రామారావు పర్య వేక్షణలోజరుగుతాయని తెలిపారు.

అలరించిన నృత్యం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్ 2017)కు విశేష ఆధరణ లభిస్తోంది. దేశ నలుమూలల నుంచి హాజరైన స్వయం సహాయక బృందాల సభ్యుల వస్త్ర, ఉత్పత్తుల ప్రదర్శన విక్రయాలు జోరందుకున్నాయి. జనవరి 3వ తేదీతో సరస్ డ్వాక్రాబజార్ ముగియనుండటంతో పెద్ద సంఖ్యలో నగరవాసులు సందర్శిస్తున్నారు. వస్త్రాలు, ఆహార పదార్థాలు, హస్తకళా వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. సాయంత్రం ప్రాంగణంలోఏర్పాటు చేసిన కళావేదికపై ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్యాలు అహుతులను అలరించాయి. అఖిల భారత డ్వాక్రాబజార్‌ను ఎమ్మెల్యే పి.వి.ఎన్. మాధవ్, హాస్యనటుడు గౌతంరాజులు సందర్శించారు.

విశ్వశాంతి కొరకు సంకీర్తన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: హారే కృష్ణ మూవ్‌మెంట్ అధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల విగ్రహం వద్ద విశ్వశాంతి కోరుతూ శుభారాంభం కార్యక్రమం నిర్వహించారు. సంకీర్తన, చైతన్య మహా ప్రభు, నిత్యానం ద మహా ప్రభులకు హారతి, విద్యార్థులచే నాటక ప్రదర్శన, నిష్కించిన భక్తదాన ప్రెసిడెంట్ హారే కృష్ణ మూవెంట్ వారిచే ప్రవచనాలు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యారులు అధిక సంఖ్య లో సంకీర్తన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతీ నెల రెండో ఆదివారం జరిగే ఈ సంకీర్తన కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వారు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. అలాగే హారేకృష్ణ మూమెంట్ నిర్వహిస్తున్న సుభోజన అన్నదాన కార్యక్రమాలకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 200 మంది పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ఐక్యతతో కృషి చేయాలి : ఐద్వా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మహిళల అభివృద్ధి కోసం అందరం మరింత ఐక్యమై కృషి చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పిలుపునిచ్చింది. కార్యాలయంలో నిర్వహించిన కొత్త సంవత్సరం వేడుకల్లో అధ్యక్ష, కార్యదర్శులు సూర్యమణ, మాధవి మాట్లాడుతూ పండుగలు, క్యాలండర్‌లో తేదీ మార్పు తప్ప ప్రజల సంక్షేమం, నిజమైన ప్రజాస్వామ్య హక్కుల రక్షణ కానేకాదని మనకు అంతకంతకు తెలుస్తోందన్నారు. వారు చెప్తున్న అభివృద్ధి, ఎన్నికలలో హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఒక్కొక్కటిగా హరించబడు తున్నాయన్నారు ప్రజలందరికీ కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం అందించాల్సిన ప్రభుత్వాలు నూతన ఆర్థిక విధానాలలో భాగంగా అన్నిటినీ ప్రైవేటుపరం చేయటం వలన పేద, సామాన్య ప్రజలు అనేక ఇబ్బం దులు పడుతున్నారని అధిక ధరలు, నిరుద్యోగం, మద్యం, చాలీచాలనీ వేతనా లు, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీ కరణ, సబ్సిడీల కుదింపు వీటన్ని టివలన బిజెపి, టీడీపీ ప్రభుత్వాలు అధికా రంలోకి వచ్చాక పోరాడి సాధించు కున్న కార్మికచట్టాలు, మహిళా చట్టాలలో ప్రమాదకరమైన సవరణలు తీసుకు వచ్చి నిరంకుశంగా వ్యవహరిసున్నారు. మహిళలపై అం క్షలు పెరుగుతున్నా యన్నారు. రానురాను విశాఖ నగరంలో మహిళలకు రక్షణ కరువవుతోంది. వరకట్నం, అత్యాచా రాలు, మ ద్యం మత్తులో మహిళలపై దారుణాలు ఈవ్‌టీజింగ్, గృహహింస,గతం కన్నా మహిళలు, దళితులు తమ సమస్యలపై నిరంతరం గళమెత్తుతు న్నారు, ఐక్యంగా ఉద్యమిస్తున్నారు. అయితే చర్మం మొద్దు బారిన మన ప్రభుత్వాల మెడలు వంచి ప్రజాసంక్షేమం కోసం, మహిళా రక్షణ కోసం, భావితరాల అభివృద్ధి కోసం పనిచేయాలంటే రాబోయే కాలంలో మనమంతా మరిం త చైతన్యవంతులమై ఐక్య ఉద్య మాలు నిర్వహించాల్సి ఉంది కనుక నూతన సంవత్స రంలో ఆదిశగా మనమం తా కృషిచేయాలని ఐద్వా అధ్యక్షురాలు సూర్యమణ, మాధవి పిలుపునిచ్చారు.

అమెరికాలో మధ్యంతర ఎన్నికలు?



2018కి స్వాగతం చెబుతూ పలు ట్వీట్లు
యూఎస్ కాంగ్రెస్‌ను నియంత్రించే దిశగా ప్రణాళికలు

వాషింగ్టన్:

ఇటీవలి కాలం లో తన వ్యాఖ్యలతో కోరి వివాదాలను కొని తెచ్చుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 2017కు వీడ్కోలు పలికి, 2018కి స్వాగతం చెప్పేవేళ, ఆయన, మధ్యంతర ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టు సంకేతాలు ఇచ్చారు. కొత్త సంవత్సరం వేళ, యూఎస్ కాంగ్రెస్ ను పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు.

యూఎస్ పన్ను వ్యవస్థ, స్టాక్ మార్కెట్లు నష్టపోతున్న తీరును ప్రస్తావించిన ఆయన, అమెరికన్లు స్మార్ట్ ఓటర్లని, 2018లో వారు డెమోక్రాట్లను ఎందుకు ఎంచుకుంటారని ప్రశ్నించారు. డెమోక్రాట్ల విధానాలు, అమెరికా గొప్ప చరిత్రను, సంస్కృతిని, సంపదను హరించి వేసేలా ఉన్నాయని ఆరోపించారు. ఐఎస్ ఐఎస్, వీఏ, జడ్జస్, స్ట్రాంగ్ బార్డర్, సెకండ్ ఏ తదితర పదాలను పలికేందుకు అమెరికన్లు ఇష్టపడటం లేదని అన్నారు. వీటిల్లో ఆయుధాల నిషేధం దిశగా, రాజ్యాంగ సవరణను సూచించే 'సెకండ్ ఏ'పై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఆయన మాటల్లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లాలన్న ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

అందుకు రవిశాస్త్రినే కారణం



కేప్‌టౌన్:

ఇటీవల కాలంలో భారత క్రికెట్ జట్టు దూకుడైన ప్రదర్శనతో వరుస విజయాల్ని సాధిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా 2017లో టీమిండియా అన్ని ఫార్మాట్లలో కలిపి 53 మ్యాచ్‌లు ఆడితే 37 విజయాల్ని సొంతం చేసుకుంది. ఇది 2016 విజయాల శాతం కంటే దాదాపు రెండు శాతం అధికం. 2016లో 67.4 శాతం విజయాల్ని టీమిండియా నమోదు చేస్తే.. గడిచిన ఏడాది 69.8 శాతంతో విజయాల్ని సొంతం చేసుకుంది. ఈ తరహాలో టీమిండియా విజయాలు సాధించడానికి ప్రధాన కోచ్ రవిశాస్త్రినే కారణమంటున్నాడు బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్. రవిశాస్త్రి పర్యవేక్షణ బాధ్యత చేపట్టిన తరువాత భారత క్రికెట్ జట్టులో మార్పు స్పష్టంగా కనబడుతోంది. బ్యాట్స్‌మన్ మైండ్‌సెట్‌ను రవిశాస్త్రి క్రమంగా మారుస్తున్నాడు. దూకుడైన ఆటను అలవాటు చేస్తూ వారిలో ఉన్న భయాన్ని, ఆందోళనను పోగొడుతున్నాడు. ఈ క్రమంలోనే ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ జట్టును ముందుకు తీసుకెళుతున్నాడు. భారత జట్టు తెగింపుతో క్రి కెట్ ఆడుతూ విజయాలు సాధిస్తుందంటే అందుకు కారణం రవిశాస్త్రినే. రిస్క్ చేయడానికి ఆటగాళ్లకు రవిశాస్త్రి స్వేచ్ఛనిస్తున్నాడు. దాంతో క్రికెటర్లు ఆత్మరక్షణ ధోరణిని వీడి.. జట్టులో ఎలాంటి బాధ్యతలనైనా స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఒకవేళ తాము విఫలమైనా.. తమకి అండగా ఒకరున్నారనే భావనతో ఆటగాళ్లు ఎటువంటి ఒడిదుడుకు లేకుండా ఆడుతున్నారు' అని సంజయ్ బంగర్ విశ్లేషించాడు.గతేడాది మధ్యలో టీమిండియా ప్రధాన కోచ్‌గా రవిశాస్త్రి బాధ్యతలు స్వీకరించాడు. అనిల్ కుంబ్లే స్థానంలో రవిశాస్త్రిని కోచ్‌గా నియమిస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది.

కిమ్ న్యూ ఇయర్ మెసేజ్

- తనదైన శైలిలో న్యూ ఇయర్ విషస్ చెప్పిన కిమ్ జాంగ్
- తన టేబుల్ పై న్యూ క్లియర్ బటన్ ఉందన్న కిమ్
- ఇది నిజంగా నిజం అంటూ హెచ్చరిక



ఉత్తర కొరియా:

ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ కొత్త సంవత్సరం శుభాకాంక్షలను తనదైన శైలిలో వినూత్నంగా తెలిపారు. తన టేబుల్ పై ఓ బటన్ ఉందని, దాన్ని నొక్కితే అణు బాంబు బయలుదేరుతుందని హెచ్చరించారు. ఉత్తర కొరియా అణ్వస్త్ర సంపద కలిగున్న దేశమేనంటూ, "నా టేబుల్ పై ఎల్లప్పుడూ న్యూక్లియర్ బటన్ ఉంటుంది. నేనేమీ బ్లాక్ మెయిల్ చేయడం లేదు. ఇది నిజంగా నిజం" అని ఆయన వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా ఉత్తర కొరియాపై ఆంక్షలను అమలు చేస్తున్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ, తన అణు పరీక్షలకు కిమ్ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. కిమ్‌ను కట్టడి చేయాలని అమెరికా ఎంతగా ప్రయత్నాలు సాగిస్తున్నా, ఫలితం మాత్రం కనిపించని పరిస్థితి.

మొదటి ప్రపంచ యుద్ధం నాటి జలాంతర్గామి



దాదాపు 103 ఏళ్లక్రితం సెప్టెంబరు 14, 1914న పపువా న్యూగినియాకు సమీపాన మునిగిపోయిన ఆస్ట్రేలియాకు చెందిన జలాంతర్గామి ఇది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు చెందిన 35 మంది సిబ్బంది ఇందులో పని చేసేవారు. యుద్ధం ప్రారంభమైన తరువాత ఆసిస్ నావికాదళం కోల్పోయిన మొదటి జలాంతర్గామి ఇదే. సముద్ర ఉపరితలానికి వెయ్యి అడుగుల దిగువన దీని శకలాలను తాజాగా కనుగొన్నారు.

పదివేల నీటి విమానాలకు ఆస్కారం

దిల్లీ:

దేశంలో చిన్నచిన్న కొలనుల నుంచి ఓడరేవుల వరకు పెద్దఎత్తున జలవనరులు ఉన్న దృష్ట్యా దాదాపు 10 వేల నీటి విమానాలను వీటిపై నడిపే అవకాశం ఉందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. ఒకే ఇంజిన్‌తో, గంటకు 400 కి.మీ. వేగంతో వెళ్లగలిగే ఇలాంటి విమానాలను దేశంలో సత్వరం ప్రవేశపెట్టడానికి తగిన నియంత్రణ వ్యవస్థ తీసుకురావాల్సిందిగా పౌరవిమానయాన శాఖను కోరినట్లు ఒక వార్తా సంస్థకు తెలిపారు. చమురు దిగుమతుల భారం దృష్ట్యా క్రమేణా విద్యుత్తు వంటి ఇతర ఇంధనాలతో నడిచే వాహనాలను ప్రోత్సహించనున్నామని తెలిపారు. భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ద్వారా త్వరలో ప్రజల నుంచి బాండ్ల రూపంలో నిధులు సమీకరించనున్నట్లు వెల్లడించారు. వీటిపై 7.75% వరకు వడ్డీ చెల్లిస్తామన్నారు.



యువీ, సచిన్ న్యూ ఇయర్ పార్టీ



ముంబయి:

ప్రపంచమంతా కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకొంటున్నారు. కొందరు తాగుతూ.. ఊగుతూ 2018ని ఆహ్వానిస్తుండగా మరికొందరు కేక్‌లు కోసి వేడుక జరుపుకొంటున్నారు. ఇప్పటికే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలు కొత్త ఏడాదికి స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా టీమిండియా మాజీ దిగ్గజం సచిన్ తెందుల్కర్, ప్రపంచకప్‌ల హీరో యువరాజ్ సింగ్, మాజీ పేసర్ అజిత్ అగార్కర్ డిసెంబర్ 30 రాత్రి కొత్త ఏడాది వేడుకకు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన చిత్రాన్ని యువీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంచాడు. 'అహ్లాదకరంగా గడిచిన గత రాత్రి పార్టీలో హాస్యాన్ని పంచిన సచిన్, అగార్కర్‌కు ధన్యవాదాలు' అని వ్యాఖ్య పెట్టాడు.

యువీ చిత్రం ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారింది. అనేక మంది లైక్‌లు కొట్టేస్తున్నారు. సచిన్ సైతం ట్విటర్‌లో గోల్ఫ్ ఆడుతున్న వీడియో ఫుటేజీని ఉంచాడు. క్రీడలు ఆనందాన్ని ఇస్తాయని వ్యాఖ్య పెట్టాడు. క్రికెట్‌కు పూర్తిగా వీడ్కోలు పలికిన తర్వాత సచిన్ కుటుంబం, సన్నిహితులు, వేడుకలు, ధార్మిక కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నాడు. యువీ మళ్లీ టీమిండియాలోకి పునరాగమనం చేయాలని పట్టుదలతో ఉన్నాడు. ఈ మధ్యనే యో-యో ఫిట్‌నెస్ పరీక్ష పాసయ్యాడు.

దక్షిణాఫ్రికా వీధుల్లో కోహ్లీ-ధావన్ స్టెప్పులు



కేప్‌టౌన్:

దక్షిణాఫ్రికా వీధుల్లో భారత క్రికెటర్లు స్టెప్పులతో అదరగొట్టారు. ఆటగాళ్లు తమ కుటుంబసభ్యులతో కలిసి కాసేపు దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వీధుల్లో చక్కర్లు కొట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక ఓ బ్యాండ్‌కు సంబంధించిన వారు పాటలతో హోరెత్తించగా అక్కడే ఉన్న కోహ్లీ-ధావన్ ఆ పాటలకు అనుగుణంగా స్టెప్పులేసి ఆకట్టుకున్నారు. పర్యాటకులు సైతం వీరి డ్యాన్స్ చూస్తూ ఉండిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెటింట్లో చక్కర్లు కొడుతోంది.


ధావన్ డ్యాన్స్ చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే కాలి గాయంతో బాధపడుతోన్న ధావన్ ఈ వీడియోలో కోలుకున్నట్లు కనిపిస్తోంది. గాయం కారణంగా ధావన్ ఇప్పటికే తొలి టెస్టు నుంచి దూరమైన సంగతి తెలిసిందే. దీంతో ధావన్ రెండో టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశం కనిపిస్తోంది. భారత్ -దక్షిణాఫ్రికా మధ్య జనవరి 5న తొలి టెస్టు ప్రారంభంకానుంది. మురళీ విజయ్- కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు.

అలాగే ఈ వీడియోలో ధావన్ కుటుంబ సభ్యులు కనిపించారు. దక్షిణాఫ్రికా పర్యటనకు భార్యాపిల్లలతో బయలుదేరాడు ధావన్. దుబాయ్ నుంచి దక్షిణాఫ్రికాకు వెళ్లే క్రమంలో జనన ధ్రువీకరణ పత్రాలు చూపించలేదని ధావన్ పిల్లలను ఎమిరేట్స్ విమానయాన సిబ్బంది అనుమతించలేదు. దీనిపై ధావన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ దేశ నిబంధనల ప్రకారం 18ఏళ్లలోపు వారు దక్షిణాఫ్రికాలో పర్యటించే సమయంలో జనన ధ్రువీకరణ పత్రాలు చూపడం తప్పనిసరని, అందుకే అడిగామని ఎమిరేట్స్ సిబ్బంది వివరణ ఇచ్చారు. ఎట్టకేలకు ధావన్ భార్యాపిల్లలు కేప్‌టౌన్ చేరుకున్నారు.

హార్వీ వెయిన్ స్టీన్ లైంగిక హింసపై
తొలిసారి స్పందించిన కేట్ విన్ స్లెట్!



హార్వీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
తాజాగా స్పందించిన కేట్ విన్ స్లెట్
అతనికి అంత సీన్ ఇవ్వలేదన్న కేట్



హార్వీ వెయిన్ స్టీన్... ఇటీవలి కాలంలో ఎంతో మంది బాలీవుడ్ హీరోయిన్లు లైంగిక ఆరోపణలు చేసిన నిర్మాత. తన చర్యలతో పలువురిని వేధించిన హార్వీ లక్ష్యంగా 'మీ టూ' అనే హ్యాష్ ట్యాగ్ మొదలవగానే, ఆయన చేతిలో వేధింపులకు గురైన పలువురు సెలబ్రిటీలు గొంతు విప్పారు. ఇక తాజాగా 'టైటానిక్' హీరోయిన్ కేట్ విన్ స్లెట్ కూడా తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పింది.

'టైటానిక్' వచ్చిన చానాళ్ల తరువాత, 2009లో కేట్, 'ది రీడర్' అనే సినిమాకు ఉత్తమ నటిగా ఆస్కార్ అందుకుంది. ఆ సమయంలో హార్వీ గురించి వేదికపై మాట్లాడాలని ఒత్తిడి వచ్చిందట. కేట్ మాత్రం ససేమిరా అని ఒక్క ముక్క కూడా హార్వీ గురించి చెప్పలేదట. ఇక, ఇప్పుడు హార్వీ గురించి ఆరోపణలు వెల్లువెత్తుతుంటే, కేట్ స్పందిస్తూ, అటువంటి వాడిని భరించడం చాలా కష్టమని తేల్చింది. తన తొలి సినిమా 'హెవెన్లీ క్రియేచర్స్'కు హార్వీ కూడా ఓ నిర్మాతని గుర్తు చేస్తూ, అపై ఎప్పుడు కలిసినా, తనకు తొలి అవకాశాన్ని నేనే ఇచ్చానని హార్వీ అంటుండేవాడని, తాను మూడుసార్లు ఆడిషన్‌కు వెళ్లి సెలక్ట్ అయితే, అతను నాకు అవకాశం ఇవ్వడమేంటని ప్రశ్నించింది. తాను ఎప్పుడు కలిసినా చాలా కటువుగా మాట్లాడేవాడని, అందువల్లే ఆస్కార్ వేడుకల్లో అతని గురించి చెప్పాల్సినంత సీన్ ఉందని అనుకోలేదని చెప్పుకొచ్చింది.

భారత కుర్రాళ్లు మెరిసేనా?
నేటి నుంచే టాటా ఓపెన్

పుణె:





మొట్ట మొదటి టాటా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఆదివారం ఇక్కడ ఆరంభం కానుంది. వింబుల్డన్ ఫైనలిస్ట్, ప్రపంచ నంబర్-6 మారిన్ సిలిక్ టోర్నీలో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నాడు. యుకి బాంబ్రి నేతృత్వంలో భారత కుర్రాళ్లు సొంతగడ్డపై పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. ఒక్క రోజులోనే వాళ్ల పూర్తిగా మారిపోతుందని చెప్పలేం. కానీ యుకి, రామ్‌కుమార్‌లు అగ్రశ్రేణి ఆటగాళ్లపై చక్కగా రాణించడం ఆశలు రేపుతోంది. వీళ్లిద్దరితోపాటు సుమీత్ నగాల్ కూడా సింగిల్స్ మెయిన్ డ్రాలో తలపడుతున్నాడు. అతడు క్వాలిఫయర్స్ ఆడి వచ్చాడు. అతడికి ఇదే తొలి ఏటీపీ ఈవెంట్. ఇక డబుల్స్‌లో ఏకంగా తొమ్మిది మంది భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. వెటరన్ స్టార్ లియాండర్ పేస్ పురవ్ రాజాతో కలిసి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. తొలి రౌండ్లో ఈ జంట డిఫెండింగ్ ఛాంపియన్ జంట రోహన్ బోపన్న, జీవన్ నెదుంచెజియన్‌లతో తలపడుతుంది. 44 ఏళ్ల పేస్ అంతగా ఫామ్‌లో లేడు. ఇటీవల పెద్దగా విజయాలు సాధించలేదు.

అఫ్ఘానిస్థాన్ క్రికెట్ కోచ్‌గా సిమ్మన్స్

కింగ్‌స్టన్:

వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఫిల్ సిమ్మన్స్ అఫ్ఘానిస్థాన్ క్రికెట్ జట్టు కోచ్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం సిమ్మన్స్ కోచ్‌గా నియమిస్తున్నట్లు అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు ట్విట్టర్‌లో ప్రకటించింది. తమ క్రికెట్ చరిత్రలో తొలి టెస్టు ఆడటానికి సిద్ధమవుతున్న వేళ అఫ్ఘాన్ క్రికెట్ కోచ్‌గా సిమ్మన్స్‌ను ఎంపిక చేయడం విశేషం. వచ్చే నెలలో జింబాబ్వేతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌కు సిమ్మన్స్ జట్టుతో కలవనున్నాడు. అంతకుముందు అఫ్ఘాన్ కన్సల్టెంట్‌గా సిమ్మన్స్ వ్యవహరించిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగానే అతన్ని ఎంపిక చేయడానికి మార్గం సుగమం అయ్యింది.

2016లో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆగ్రహానికి గురైన సిమ్మన్స్ కోచ్ పదవిని కోల్పోయాడు. భారత్ లో జరిగిన ట్వంటీ 20 వరల్డ్ కప్ ను వెస్టిండీస్ గెలవడంలో సిమ్మన్స్ కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ వరల్డ్ కప్ అనంతరం ఆటగాళ్లకు విండీస్ బోర్డుకు విభేదాలు తలెత్తడంతో అది సిమ్మన్స్‌పై కూడా పడింది. దానిలో భాగంగా పలువురు కీలక ఆటగాళ్లతో పాటు, సిమ్మన్స్ ను కూడా కోచ్ పదవి నుంచి విండీస్ బోర్డు తప్పించింది.

కాగా, గతంలో 2007 నుంచి 2015 వరల్డ్ కప్ వరకూ ఐర్లాండ్ జట్టుకు సిమ్మన్స్ కోచ్ గా వ్యవహరించాడు. అతని పర్యవేక్షణలో ఐర్లాండ్ జట్టు కొన్ని అద్భుత విజయాలను సొంతం చేసుకుంది. ప్రధానంగా 11 అసోసియేట్ ట్రోఫీల్లో ఐర్లాండ్ ఆధిక్యంలో నిలవడంలో కీలక పాత్ర పోషించిన సిమ్మన్స్.. 2011, 15 వన్డే వరల్డ్ కప్ కు ఆ జట్టు అరత సాధించడంలో కూడా ముఖ్య పాత్ర నిర్వర్తించాడు. ఇంగ్లండ్, వెస్టిండీస్, జింబాబ్వే జట్లను ఐర్లాండ్ అప్పట్లో ఓడించి సంచలనం సృష్టించడంలో సిమ్మన్స్ పాత్ర వెలకట్టలేనిది.



పార్కింగ్ స్టాండ్‌లా మారిన పోలీస్‌స్టేషన్



హైదరాబాద్:

ఇన్ని కార్లు ఒక్కచోటే చూసి ఇదేదో కార్లు పార్కింగ్ చేసే స్థలం అనుకోకండి. ఇది జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్. అవును నిజమే. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు సోమవారం తెల్లవారుజాము వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. 150 బృందాలుగా ఏర్పడిన పోలీసులు అనేక చోట్ల బారికేడ్లు ఏర్పాటుచేసి శ్వాస పరీక్షలు నిర్వహించారు. మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సుమారు 1500కు పైగా వాహనాలను స్వాధీనం చేశారు. ఆ సీజ్ చేసిన వాహనాలను ఆయా పరిధిలోని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఎక్కువ వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పోలీస్‌స్టేషన్ ప్రాంగణమంతా నిండిపోయింది. లోపల స్థలం చాలక కొన్ని కార్లను రోడ్డు పక్కనే నిలిపివేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లలో ఖరీదైనవీ ఉన్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.


1.9 కోట్లమందిని భారత పౌరులుగా గుర్తించారు!

గువాహటి:



రాష్ట్రంలోని 1.9 కోట్లమందిని చట్టబద్ధమైన పౌరులుగా గుర్తిస్తూ అసోం ప్రభుత్వం ఆదివారం అర్ధరాత్రి జాతీయ పౌర నమోదు (ఎన్‌ఆర్సీ) తొలి ముసాయిదాను ప్రచురించింది. మొత్తం 3.29 కోట్లమంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 1.9 కోట్లమందిని చట్టబద్ధమైన భారత పౌరులుగా గుర్తించింది. మిగతా వారు దరఖాస్తులు వివిధ ధ్రువీకరణ దశల్లో ఉన్నాయని భారత రిజిస్ట్రార్ జనరల్ శైలేష్ తెలిపారు. అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ కూడా ఈ విషయమై స్పందించారు. ఈ జాబితాలో పేరులేని 'నిజమైన పౌరులు' ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తుది జాబితాలో వారి పేర్లు తప్పకుండా ఉంటాయని సీఎం సోనోవాల్ అన్నారు. ఇది ఈ జాబితాను రూపొందించడం చారిత్మాతక సందర్భమని ఆయన అభివర్ణించారు. దేశ విభజన అనంతర వలసల నేపథ్యంలో 1951లో జాతీయ పౌర నమోదు జాబితాను తొలిసారి చేపట్టిన రాష్ట్రంగా అసోం నిలిచిందని, ఇప్పుడు కూడా అలాంటి జాబితా రూపకల్పనను చేపట్టిన ఏకైక రాష్ట్రం అసో అని అన్నారు. 'ఈ-సేవ' కేంద్రాలు, ఎస్సెమ్మెస్ సర్వీస్ ద్వారా తమ పేరు జాబితాలో ఉందో లేదో ప్రజలు తెలుసుకోవచ్చు. పొరుగు దేశాల నుంచి వలసల నేపథ్యంలో అసోంలోని నిజమైన స్థానిక పౌరుల గుర్తింపు కోసం జాతీయ పౌర నమోదును చేపట్టాలన్న డిమాండ్‌పై 2005 నుంచి చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం దీనిని చేపట్టింది.

ఏ హాల్లో ఏ సినిమా





వీ మ్యాక్స్-1		ఒక్క క్షణం
వీ మ్యాక్స్-2		జవాన్
వీ మ్యాక్స్-3		2 కంట్రీస్
లీలామహల్	(2562480)	ప్రాజెక్ట్
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	హలో
శరత్	(2747151)	-----
జగదాంబ	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
రమాదేవి	(2564796)	FERDINAND
శారద	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం

కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	గృహం
వెంకటేశ్వర	(2565566)	హలో
గోకుల్	(2562482)	మిడిల్ క్లాస్ అబ్బాయి
పరమేశ్వరి	(2558186)	ప్రాజెక్ట్
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	ఒక్క క్షణం
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
నరసింహ	(2520974)	ఒక్క క్షణం
శ్రీ నరసింహ	(2520974)	2 కంట్రీస్
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		ఇఈ
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్‌ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		జవాన్
శ్రీకన్య స్క్రీన్	(2517976)	2 కంట్రీస్
శ్రీకన్య హెవెన్		మిడిల్ క్లాస్ అబ్బాయి
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్‌ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మీకాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 2		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 3		హలో

అనకాపల్లి

షిర్డిసాయి	(324333)	సీత
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		ఒక్క క్షణం
సత్యనారాయణ		హలో
సత్యనారాయణ స్క్రీన్ 2		మళ్ళీరావా..
వెంకటేశ్వర (రామకృష్ణ)		ప్రాజెక్ట్
రామచంద్ర		2 కంట్రీస్

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం | మంగళవారం 2-1-2018

పాత్ర ఇండియా బీపీఓ కార్నివాల్ ప్రారంభం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:

పాత్ర ఇండియా బీపీఓ మురళి నగర్ ఆధ్వర్యంలో కార్నివాల్ సోమవారం నిర్వహించారు సుమారు 20 స్టాల్ప్ పైగా ఏర్పాటు చేసిన వాటిలో బట్టలు, ఫుడ్ , ఇంటీరియల్ డెకరేషన్, హెల్త్ సంబంధించిన వాటి స్టాల్స్ ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ ముక్క వల్లి మాట్లాడుతూ సరసమైన ధరలకు పాత్ర బీపీ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఈ స్టాల్స్ ఈ కార్నివాల్ దోహదకరంగా ఉందని తెలిపారు .ముఖ్యంగా రానున్న సంక్రాంతి పండుగల సందర్భంగా ఒకేచోట అన్ని రకాల వస్తువులు దొరకడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్నివాల్లో భాగంగా స్టాల్స్ జనవరి 3 వరకు నిర్వహించబడతాయని కనుక తమసిబ్బంది వస్తారని తెలిపారు .కనుక ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఇప్పటికే మా సంస్థ సేవాకార్యక్రమాలను పలుసందరాలేలో నిర్వహించామని ఈ సందర్భంగా గుర్తుచేశారు .తదానంతరం ప్రతి స్టాల్స్ వద్దకు వెళ్లి పర్యవేక్షించారు . తదానంతరం పాత్ర బీపీఓ ఆవరణలో కేక్ కట్ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీని పిండి హెచ్ ఆర్ ఎడ్మినిస్ట్రేషన్ మేనేజర్ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్ సుదీప్ తెక్కడిల్ , మరియు సిబ్బంది పాల్గున్నారు .

టీడీపీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాగజగదీష్ తదితరులు

అనకాపలి, న్యూస్‌లీడర్:

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వర రావు స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల సత్యనారాయణ, కర్రి మల్లేశ్వర రావు, బొడ్డేడ శ్రీను, బుద్ద ఈశ్వరరావు, టీడీపీ కార్యకర్త, వార్డు నాయకుడు బొడ్డేడ మురళీ రూపొందించిన క్యాలెండర్‌ను జగదీష్ ఆవిష్కరించారు.

రెచ్చగొడితే రాజకీయాల్లోకేనట



వెండితెర మీద తన నటనతో కొత్త వెలుగుల్ని తీసుకొస్తే నటుడు.. తెర వెనుక అందుకు భిన్నంగా వ్యవహరించటం మామూలే. కానీ.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ తీరు ఇందుకు భిన్నంగా. రీల్ లైఫ్ లో విలన్ గా.. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పలు పాత్రలు పోషించే ఆయన.. రియల్ లైఫ్ లో ఎవరూ ఊహించని రీతిలో ఆయన జీవనం ఉంటుంది. తనను నమ్ముకున్న వారికి.. తన దగ్గర పని చేసే వారికి ఏ సెలబ్రిటీ చేయనంత సాయం చేయటమే కాదు.. తన వ్యక్తిగత పనులు చేసి పెట్టే ఉద్యోగులకు ఖరీదైన ఇళ్లను కట్టించి.. ఉచితంగా ఇప్పించిన పెద్ద మనసు ప్రకాశ్ రాజ్ ది. విషయం ఏదైనా సరే.. సూటిగా అడిగేసేందుకు అస్సలు వెనుకాడరు. దేశం మొత్తం మోడీని ఆరాధిస్తూ.. ఆయన్ను పొగిడేందుకు సెలబ్రిటీలు ఒకరితో ఒకరు పోటీ పడుతున్న వేళ.. దేశంలో దిగజారిన శాంతిభద్ర తలపై తీవ్రంగా తప్పుపడుతూ వార్తల్లోకి వచ్చేశారు ప్రకాశ్ రాజ్. తనకు సన్నిహితురాలైన జర్నలిస్ట్ ను హత్య చేసిన వైనంపై ఆయన నిరసన గళం కమలనాథులకు కోపం తెప్పిస్తోంది. ప్రకాశ్ రాజ్ [illegible] పట్టించుకోకుండా.. తమ అధినేత మోడీని తప్పు పడుతున్నారన్న ఆగ్రహంతో విరుచుకుపడుతున్న వైనం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా తనదైన శైలిలో వ్యాఖ్యలు చేసి సంచలనంగా మారారు ప్రకాశ్రాజ్. ప్రెస్ క్లబ్ ఆఫ్ బెంగళూరు నుంచి ఈ ఏడాది ఉత్తమ వ్యక్తి పురస్కారం పొందిన సందర్భంగా మాట్లాడిన ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు రాజకీయాలంటే ఆసక్తి లేదని.. అయితే పదే పదే రెచ్చగొడితే మాత్రం తాను రాజకీయాల్లోకి వచ్చేందుకు వెనుకాడనని వ్యాఖ్యానించారు. రాజకీయాలనేవి కష్టమైనవని.. కానీ పదే పదే రెచ్చగొడితే రాజకీయాల్లోకి వస్తానన్నారు. ఆ మాటల్ని ఆయన.. కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సక్షంలోనే చేయటం గమనార్హ.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
మంగళవారం 2-1-2018

S & D

జన్మభూమి - మాఊరు ప్రారంభం

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలో ఐదవ విడత జన్మభూమి - మావూరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో బీవీ సత్యనారాయణ తెలిపారు. రెండవ తేదీన ఎంపీడీవో చరకాం, తహశీల్దార్ భీమవరం, ఈవోఆర్డీ గొబ్బూరులకు టీమ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ జన్మభూమిలో పెండింగులో ఉన్న సమస్యలు, రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల రుణాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు



మాజీ మంత్రి వీరభద్రరావును గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



మాజీ మంత్రి వీరభద్రరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని స్థానిక బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీగౌరీసేవా సంఘం కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ వేదికలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి క్లబ్ ఛైర్మన్ బీఎస్‌ఎంకే జోగినాయుడు, అధ్యక్షుడు కర్రి చిన అప్పలనాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కొణతాల సూరి జగ్గారావు, ఉపాధ్యక్షులు యల్లపు రాము, సహాయ కార్యదర్శి శరగడం నర్సింహమూర్తి, మళ్ల వెంకట రామారావు, బీఎస్ అప్పారావు, కర్రి సన్యాసినాయుడు (ఎస్‌ఎల్‌జీటీ) పాల్గొన్నారు.

గవరపాలెంలో.. పట్టణంలోని గవరపాలెంకు చెందిన క్రికెట్ అభిమాని



మాజీ మంత్రి కొణతాలకు కేక్ తినిపిస్తున్న అభిమానులు

పెతకంశెట్టి శ్రీనివాసరావు కొత్త ఒరవడిలో ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని గెడ్డంపై ఒక ప్రక్క 2018, మరో ప్రక్క హ్యాపీ న్యూఇయర్ అని ఇంగ్లీషు అక్షరాలను చెక్కించుకొని శుభాకాంక్షలు తెలిపారు.

ఎలమంచిలిలో.. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమ వారం విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నలుమూలల నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచుల, నాయకులు, కార్యకర్తలు రావడంతో తన నివాసంలో సందడి నెలకొంది. తులసీనగర్‌లో తులసీరావు నివాసం వద్ద సందడి నెలకొంది. విశాఖ డెయిరీ కృషి ఆసుపత్రి సీఈవో, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆడారి ఆనందకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అధిక సంఖ్యలో నాయకులు తెలిపారు. ఇందులో కొఠారు సాంబ, టీడీపీ నాయకులు మళ్ల కొండబాబు, కౌన్సిలర్లు, బొద్దేడ చంద్రరావు, యల్లపు గోపీ, పదాల సూరిబాబు, నాయకులు దవులూరి పెంటయ్య, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణ, పలువురు ఉద్యోగస్తులు, నాయకులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో.. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన న్యూఇయర్ వేడుకల సంస్కృతి గత కొన్నేళ్లుగా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించింది. డిశంబరు 31వ తేదీ ఆదివారం కావడంతో యువత కేరింతలతో న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి.ఆదివారం సాయంత్రం నుండే పార్టీలు, డిన్నర్‌లతో గ్రామాల్లో సందడి నెలకొంది.అర్ధరాత్రి వరకు గ్రామాల్లో యువత రోడ్లపై సంచరిస్తూ హ్యాపీ న్యూఇయర్ విషెస్ తెలుపుతూ ఉత్సాహంగా గడిపారు.వడ్డాది జంక్షన్‌లో పలు హోటల్స్, దాబాలలో న్యూఇయర్ సెలబ్రేషన్స్‌కి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.రోడ్లన్నీ రద్దీగా కనిపించాయి. సోమవారం ఉదయం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అచ్యుతాపురంలో.. మండల కేంద్రం అచ్యుతాపురంలో సోమవారం ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా ఫాస్టర్ ఎ.ప్రభాకరరావు, సుజాత అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ప్రతీ ఒక్కరికి నూతన సంవత్సర వేడుకలు జరిపారు. అనంతరం క్రీస్తు బోధనలు వినిపిస్తూ నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెండు వందల మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కశింకోటలో.. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పంచదార్ల లక్ష్మికి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో వేగి గోపీకృష్ణ, నిమ్మదాల త్రినాధరావు, ఆడారి నర్సింగరావు, కొంతం ఆదిబాబు, చిట్టంరెడ్డి ఈశ్వరరావు, అద్దంకి సతీష్, కడిమిశెట్టి నర్సింగరావు, పంచదార్ల సూరిబాబు, కాండ్రేగుల సతీష్, కర్రి దుర్గ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిటౌన్‌లో.. నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు స్వగృహం ఆయన అభిమానులతో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి దాడికి శుభాకాంక్షలు తెలియజేశారు. కోటిపల్లి జేజిబాబు, కోటిపల్లి శ్రీను దాడిని గజమాలతో సత్కరించారు. అభిమానుల మధ్య దాడి నూతన సంవత్సర సందర్భంగా తయారు చేయించిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దాడి తనయులు జగన్ ప్రభాకర్, రత్నాకర్, జయవీర్‌తో పాటుగా మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ విల్లూరి పైదారావు, కొణతాల సత్యనారాయణ, కొణతాల రాజేంద్ర, కొణతాల మురళీకృష్ణ,కోరిబిల్లి హరి, సాలాపు సూరి అప్పారావు, దాడి భోగలింగేశ్వరరావు, పెతకంశెట్టి జగన్మోహన్, పీవీ రమణ, విల్లూరి రాము,కొణతాల కాశీ విశ్వనాథం, భీశెట్టి కృష్ణ అప్పారావు,బొడ్డపాటి రాజారావు,ఓమాల కాశి, దొడ్డి బుద్ధ సత్యనారాయణ,మళ్ల బుల్లిబాబు, డాక్టర్ రామ్మూర్తి, వేగి దొరబాబు, వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు, నల్లల దేముళ్లు, చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు, జీవీఎంసీ అధికారులు జెడ్సీ షేక్ సుభానీ,నూకాంబిక దేవస్థాన ఈఓ ఎస్.సుజాత, ఏసీపీ అమ్మాజీరావు, బిల్డింగ్ ఇనస్పెక్టర్లు వెంకటేశ్వరరావు, తహశీల్దార్ సత్యనారాయణ, డీసీహెచ్‌ఎస్ నాయక్, వైసీపీ, సీపీఐ ,సీపీఎం నాయకులు, డైట్, డీవీఎన్, దాడి సత్యనారాయణ, సర్వేపల్లి కళాశాలల ఉపాధ్యాయులు, గౌరీపంచాయతన దేవాలయ కమిటీ ప్రతినిధులు పెంటకోట సుబ్రహ్మణ్యం, బుద్ధ మురళీతాతారావు, దాడి విశ్వనాథం, గౌరీ పీఏసీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘ నేతలు,పలువురు మాజీ కౌన్సిలర్లు, బెల్లం మార్కెట్ కార్మికులు, వర్తకులు పాల్గొన్నారు. అమరావతి కేటరర్స్ అధినేత కొణతాల గోపీకృష్ణ తన అభిమానులతో మాజీ మంత్రి దాడిని ఘనంగా సత్కరించారు. అలాగే బెల్లం వర్తకులు పెంటకోట సుబ్రహ్మణ్యం, బొద్దేడ రాము తదితరులు దాడికి శుభాకాంక్షలు తెలిపారు.



పరుచూరి భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కొణతాలకు అభినందనలు
మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాల నుంచి అభిమానులు తరలివచ్చి అభినందనలు తెలిపారు.గవరపాలెంలోని సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభ నారాయణరావు, సాయిబునాయుడు, గౌరీపీఏసీఎస్ ఛైర్మన్ కర్రి మహాలక్ష్మినాయుడు,బుద్ధ మహాలక్ష్మినాయుడు,పీలా నాగశ్రీను (గొల్లబాబు),బుద్ధ తాతారావు,విల్లూరి ధర్మరాజు,కర్రి సత్యనారాయణ, పొలిమేర పూర్ణచంద్రరావు, పెంటకోట రమణబాబు, భీశెట్టి రాము, కాండ్రేగుల చందు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా కశింకోట మండలం కొణతాల అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ను కొణతాల రామకృష్ణ కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మినారాయణ(పెదబాబు), రఘునాథ్, కేకును కట్ చేశారు.అలాగే బెల్లం మార్కెట్ వర్తకులు, కార్మికులు, ఆదినారాయణ మహిళా కళాశాల అధ్యాపకులు, గౌరీపంచాయతన దేవాలయ కమిటీ ప్రతినిధులు పెంటకోట సుబ్రహ్మణ్యం, శరగడం నాగబాబు, బుద్ధ రామకృష్ణ, కర్రి సన్యాసినాయుడు (ఎస్‌ఎల్‌జీటీ), బుద్ధ మురళీతాతారావు, దాడి విశ్వనాథం,వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు,నూకాంబిక దేవస్థాన ఈఓ ఎన్.సుజాతజీవీఎంసీ అధికారులు జెడ్సీ షేక్ సుభానీ, ఏసీపీ అమ్మాజీరావు, బిల్డింగ్ ఇనస్పెక్టర్లు వెంకటేశ్వరరావు, తహశీల్దార్ సత్యనారాయణ, డీసీహెచ్‌ఎస్ నాయక్, గౌరీ పీఏసీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, బెల్లం మార్కెట్ కార్మికులు, వర్తకులు పాల్గొన్నారు. తదితరులు కూడా కొణతాల సోదరులను కలిసి అభినందనలు తెలిపారు. ఇదిలావుండగా యువజన నాయకుడు పలకా రవి తన మిత్ర బృందంతో తరలివెళ్లి కొణతాలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ కార్యాలయంలో... అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్యాలయం నూతన సంవత్సర సందర్భంగా కిటకిటలాడింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు ఎంపీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, డా॥కె.కె.వి.ఏ. నారాయణరావు, తాకాశి ఉమామహేశ్వరరావు(బాబు), ఎం.పి.పి.లు కొణతాల వెంకటసావిత్రి, పంచదార్ల లక్ష్మి, మాజీ ఎంపీపీ పెంటకోట సుబ్బలక్ష్మి. జెడ్‌పిటిసిలు మలసాల ధనమ్మ, పల్లెల్ల గంగాభవానీ, మళ్ల సురేంద్ర, మలసాల రమణారావు, కొణతాల శ్రీనివాసరావు, డా॥కె. విష్ణుమూర్తి, సత్యవతి, గుత్తా ప్రభాకరచౌదరి, కరణం శ్రీనివాసరావు(చెక్కలన్న), శెట్టి వెంకటరమణ, బొద్దేడ మురళి, రొంగలి శ్రీరామ్మూర్తి, తాడి రామకృష్ణ, కటారు శ్రీనివాసరావు, కొంతం ఆదినారాయణ, బుదిరెడ్డి చిన్న, బొలిశెట్టి శ్రీనివాసరావు, బి.ఎస్.ఎం.కె. జోగినాయుడు, నిమ్మదాల త్రినాధరావు, అల్లెపు కామేశ్వరరావు, దాడి వాసు, కాయల మురళి, వేగి గోపి, వేగి వెంకటరావు, దూలం గోపీ,వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు,నూకాంబిక దేవస్థాన ఈఓ ఎస్.సుజాత తదితరులు ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఇదిలా ఉండగా డీఎస్పీ కేవీ రమణ, పట్టణ సీఐ ఎస్.విద్యాసాగరరావు, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐ రవికుమార్ తదితరులు ఎంపీ అవంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే



అమర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

ఎంపీ సోదరుడు ముత్తంశెట్టి మహేష్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో... అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దంపతులను నూతన సంవత్సర సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా సుంకరమెట్ట సత్యనారాయణమూర్తి దేవస్థానంవద్ద స్వామివారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, డా॥కె.కె.వి.ఎ. నారాయణరావు, మళ్ల సురేంద్ర, తాకాశి ఉమామహేశ్వరరావు(బాబు), ఎం.పి.పి.లు కొణతాల వెంకటసావిత్రి, పంచదార్ల లక్ష్మి, జెడ్‌పిటిసిలు మలసాల ధనమ్మ, పల్లెల గంగాభవానీ, మలసాల రమణారావు, కొణతాల శ్రీనివాసరావు, డా॥కె. విష్ణుమూర్తి, సత్యవతి, గుత్తా ప్రభాకరచౌదరి, శెట్టి వెంకటరమణ, బొద్దేడ మురళి, రొంగలి శ్రీరామ్మూర్తి, బొలిశెట్టి శ్రీనివాసరావు, బి.ఎస్.ఎం.కె. జోగినాయుడు, నిమ్మదాల త్రినాధరావు, అల్లెపు కామేశ్వరరావు, దాడి వాసు, కాయల మురళి, వేగి గోపి, వేగి వెంకటరావు, దూలం గోపీ, ఆర్డీఓ ఎంపీ సూర్యకళ, తహశీల్దార్‌లు సత్యనారాయణ, జ్ఞానవేణి, ఎంపీడీఓలు వెంకటరమణ, సత్యనారాయణ, డీఎస్పీ కేవీ రమణ, సీఐ విద్యాసాగర్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు లక్ష్మణరావు, జీవీఎంసీ అధికారులు ఏసీపీ అమ్మాజీరావు, పీఆర్‌డీఈ భాస్కరరావు, ఏఈ రాజశేఖర్, ఇంజనీరింగ్ అధికారులు, బిల్డింగ్ ఇనస్పెక్టర్లు వెంకటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్ నాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహన్ , ఎన్టీఆర్ వైద్యాలయ సిబ్బంది, ఎంఈఓ దివాకర్, ఏపీపీ మళ్ల జయరాం,బొద్దేడ రాజగోపాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిళ్లా హరశ్రీనివాసరావు, ప్రతినిధులు దూరిశెట్టి చలపతిరావు,వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు,ఉపాధ్యాయ సంఘ నేతలు,పలువురు మాజీ కౌన్సిలర్లు, బెల్లం మార్కెట్ కార్మికులు, వర్తకులు ,వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, తదితరులు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదమంత్రాలో ఆశీర్వచనం అందజేసిన అనంతరం సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. శుభాకాంక్షలు తెలియజేసినవారిలో కొణతాల రత్నకుమారి, మళ్ల సూరిబాబు, మళ్ల సీతారాం, వేగి కృష్ణ, బొద్దేడ కాశి, ముత్తపాటి గోపాలరావు, నడిపల్లి గణేష్, సిరసపల్లి సన్యాసిరావు, వానపల్లి బాబూరావు, సూరంపూడి రఘురామయ్య, కొత్తూరు సర్పంచ్ మేడిశెట్టి రాధానూకరాజు, పచ్చికోరు రాము, రేఖా రమణమూర్తి, కరణం శ్రీను(చెక్కలన్న), సర్పంచ్ లు కరణం చిన్నారావు, నంబారు శ్రీను, సేనాపతి స్వరూప, చదరం మహాలక్ష్మినాయుడు, పోల్నాటి అప్పారావు, గుత్తా ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

జగన్‌కు అభినందనలు... మున్సిపల్ మాజీ ఛైర్మన్ కొణతాల జగన్నాథరావు నాయుడు(జగన్)కు నూతన సంవత్సర సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు



తులసీరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు, జగన్ అభిమానులు బుద్ధ సత్యనారాయణ, కర్రి అప్పారావు, జీవీఎంసీ సిబ్బంది, కొలగార్లు,కళాశాల సంఘ ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, విల్లూరి బాలకృష్ణ, ఎంఎన్‌ఎస్ అప్పారావు, పెట్ల నాగేశ్వరావు, జగన్‌ను ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.అనంతరం పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. అదేవిధంగా పరుచూరి భాస్కరరావుకు సూర్యనారాయణ దేవస్థానం ఛైర్మన్ కొణతాల బాబూరావు, పాలకవర్గ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెట్టెం నాగేశ్వరరావు, గొల్లవిల్లి కోటేశ్వరరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు. అలాగే కొణతాల వెంకటరావుకు ఆయన స్వగృహంలో మహిళా సంఘాల ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్‌కు మండల వైసీపీ నాయకుడు నారపిన్ని చంద్రశేఖర్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పట్టణ బీజేపీ నాయకుడు కోలపర్తి ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే పీలాకు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు



నూకాంబికను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పీలా దంపతులు



ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ, సీఐ



కేక్ కట్ చేస్తున్న ఎంపీ అవంతి

విద్యార్థుల అపూర్వ కలయిక

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా తమ కుటుంబా లతో కలిసి ఒకే చోట కలుసుకున్నారు. మండలంలోని అరబుపాలెం గ్రామంలో గల శ్రీ మునిలితల్లి అమ్మవారి గుడివద్ద వీరంతా కలుసుకొని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఆట పాటలతో సాయంత్రం వరకు సరదాగా గడిపారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.



బ్యాంకు ఉన్నతకి పాటుపడాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
అందరూ బ్యాంకు ఉన్నతికి పాటుపడాలని ఆంధ్రా బ్యాంకు వైజాగ్ జోనల్ మేనేజర్ ఇ.కోటిరెడ్డి కోరారు. ఆంధ్రా బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ విశాఖపట్నంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బాపూజీ, వైజాగ్ జోనల్ సెక్రటరీ వసంతరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కేవీఎస్ ఉష, డిప్యూటీ జోనల్ సెక్రటరీ కాండ్రేగుల హరికృష్ణ, ట్రెజరర్ సీలాటి శివ, డి.శ్రీనివాసరావు, ఆర్.రవిశంకర్‌రెడ్డి, చీఫ్ మేనేజర్లు బీకే నాయుడు, వీరభద్రరావు, దుర్గాప్రసాద్, పీవో ఉష పాల్గొన్నారు.

ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్‌గా రమణారావు?

త్వరలో ఉత్తర్వులు జారీ

కశింకోట, న్యూస్‌లీడర్:
ప్రస్తుతం మండల టీడీపీ అధ్యక్షునిగా, విశాఖ డెయిరీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మలసాల రమణారావుకు ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ పదవి ఖరారు అయినట్లు తెలిసింది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఇంకా వెలువలేదు. అయితే రమణారావుగానీ, అతని కుమారుడు కుమార్‌రాజాకు గానీ ఎవరికి ఛైర్మన్ పదవి ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. ఆర్‌ఈసీఎస్ వర్గాలుకూడా రమణారావుకే ఛైర్మన్ పదవి ఖరారు అయినట్లు చెబుతున్నారు. అదేవిధంగా ఎప్పటి నుంచో ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ పదవిని అనకాపల్లి నియోజకవర్గంకు రావాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఇప్పుడు రమణారావుకు ఛైర్మన్ పదవి వస్తే ఆ కోరిక తీరినట్లవుతుంది. అలాగే కశింకోట మండలంకు చెందిన రమణారావుకు ఛైర్మన్ పదవి ఖరారు అయిందని వార్త వినగానే మండల ప్రజలు, మలసాల అభిమానులు ఆనందోత్సవాల్లో మునిగి తేలుతున్నారు. రమణారావు వంటి మంచి మనిషికి ఈ ఛైర్మన్ పదవి వరించడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు చెబుతున్నారు.



మలసాల రమణారావు

విజయకుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



విజయకుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుందరపు విజయకుమార్ ఎలమంచిలి తన నివాసంలో ఏర్పాటు చేసిన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో నియోజకవర్గంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సుందరపు సత్యనారాయణ, అన్నం బాబ్జీ, లపుడు లోవరాజు, బుల్లిబాబు, అనపర్తి రాజు, సత్యనారాయణ, చిట్టిబాబు, బొద్దపు శ్రీను, గొర్లి నానాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణ విజయాలు సీడీ ఆవిష్కరణ



సీడీని అందిస్తున్న మాజీ మంత్రి కొణతాల

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక గవరపాలెంలో సంతబయలు వద్ద కొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్‌లో సోమవారం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ చేతులమీదుగా రామకృష్ణ విజయాలు అనే సీడీ క్యాసెట్ ఆవిష్కరణ జరిగింది. కొణతాల అభిమాని ఆళ్ల రామచంద్రరావు (ఫ్రిజ్ పాయింట్) స్వీయ పర్యవేక్షణలో ఈ క్యాసెట్‌ను రూపకల్పన చేసి కొణతాల లక్ష్మినారాయణ (పెదబాబు), రఘుబాబు సమక్షంలో సుమారు 300 సీడీ క్యాసెట్లను ఆవిష్కరించి అభిమానులకు పంపిణీ చేశారు. డీవీ కృష్ణారావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో కొయిలాడ సత్యనారాయణ రచించి గానం చేసిన ఈ క్యాసెట్‌ను అందరికి పంచారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, డాక్టర్ జి.రామ్మూర్తి, వేచలం దేముడు మాస్టారు, అదపా నర్సింహమూర్తి, చీడికాడ జెడ్పీటీసీ సత్యవతమ్మ, చీడికాడ పీవీజే కుమార్, తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, పిళ్లా హర శ్రీనివాసరావు, ఆడారి స్వామి వీర వెంకట సత్యనారాయణ (అడ్వకేట్) పెద్ద ఎత్తున కొణతాల అభిమానులు పాల్గొన్నారు.




సీడీని ఆవిష్కరిస్తున్న కొణతాల లక్ష్మీనారాయణ, రఘుబాబు, అభిమానులు

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నక్కపల్లి, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐదవ విడత జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గల అందరు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి రోజుకు మూడు బృందాలుగా వెళ్లి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రెండవ తేదీన నక్కపల్లి, మూడున దేవవరం, రేబాక, బంగారమ్మపేట, డొంకాడ, రమణయ్యపేట, గునిపూడి నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సహకరించి జయప్రదం చేయాలని కోరారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ముద్రించిన క్యాలెండర్లు, డైరీలను మండలంలోని బంగారుమెట్ట ప్రాథమిక పాఠశాలలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తమరాన త్రినాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలోనైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీ ఎఫ్ బుచ్చెయ్యపేట, చోడవరం, చీడికాడ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పి.అయ్యన్న, బి.దే ముడుబాబు, వి.గోవింద, ఎంఎం ఎల్ నాయుడు, జీపీఏ నాయుడు, వరహాలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు